DATE: 24-05-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

మంగళవారం 24 మే, 2022

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

సంపుటి(Volume) : 3 పేజీలు - 08

సంచిక(Issue) : 47 వెల: రూ 5/-

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



లంచం అడిగిన డాక్టర్‌పై సస్పెన్షన్ వేటు
కొండాపూర్ ఆస్పత్రి సందర్శనలో మంత్రి హరీష్ రావు 5లో



రాజ్యసభకు గాయత్రి రవి ఎన్నిక ఏకగ్రీవం
ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ గడువు 5లో

# భారత్, జపాన్ సహజ భాగస్వాములం

- భారత్, జపాన్‌ది ఆధ్యాత్మిక సాంస్కృతిక బంధం
- భారత్ అభివృద్ధిలో జపనీయులది కీలక భూమిక
- ప్రవాసభారతీయుల సమావేశంలో మోడీ వెల్లడి
- పలువురు దిగ్గజ కంపెనీల అధిపతులతో భేటీ
- ఎన్ఇసి ఛైర్మన్‌తో మోడీ భేటీ
- దేశంలో టెక్నాలజీ అభివృద్ధిపై చర్చలు

టోక్యో,మే23: ఇండియా అభివృద్ధి ప్రయాణంలో జపాన్‌ది కీలకపాత్ర అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. భారత్, జపాన్ సహజ భాగస్వాములన్నారు. జపాన్, భారత్ మధ్య సాన్నిహిత్యం, ఆధ్యాత్మికత, సన్నిహిత సహకారం ఉందన్నారు. బుద్ద భగవానుడి బాటలో నడవటం నేటి ప్రపంచానికి చాలా అవసరమని.. మానవాళి ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కారం అదొక్కటేనన్నారు. ప్రవాస భారతీయులు విదేశాల్లో ఉంటున్నా మాతృభూమిని మరువకపోవడం అతిపెద్ద బలమని చెప్పారు. జపాన్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ.. టోక్యోలో ప్రవాస భారతీయుల సమావేశంలో మాట్లాడారు. భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో జపాన్ పెట్టుబడులు ముఖ్యమైన పాత్ర పోషించాయని ప్రధాని మోదీ అన్నారు. సోమవారం ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడారు. మరోవైపు జపాన్‌కు చెందిన 30పైగా దిగ్గజ వ్యాపార సంస్థల టాప్ ఎగ్జిక్యూటివ్‌లు,




సీఈఓలతో సమావేశమయ్యారు. భారత్‌లో పెట్టుబడి అవకాశాలను వారికి వివరించారు మోదీ. భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో జపాన్ పెట్టుబడులు ముఖ్యమైన పాత్ర పోషించాయని చెప్పారు. ఎంత పెద్ద సమస్య ఎదురొచ్చినా పరిష్కారాన్ని కనుగొనే సత్తా భారత్‌కు ఉందని పేర్కొన్నారు. కరోనా మహమ్మారి విజృంభణ సమయంలో, అనిశ్చితి వాతావరణం ఉండేదని ఆయన అన్నారు. అలాంటి పరిస్థితుల్లో కూడా భారత్ కోట్లాది పౌరులకు 'మేడ్ ఇన్ ఇండియా' వ్యాక్సిన్‌లను సరఫరా చేసిందని, వందకుపైగా దేశాలకు పంపిందని చెప్పారు. 'నేను జపాన్‌ను సందర్శించినప్పుడల్లా, మీరు ఆప్యాయత చూపిస్తున్నారు. మీలో చాలా మంది జపాన్‌లో అనేక సంవత్సరాల క్రితం స్థిరపడ్డారు. ఇక్కడి సంస్కృతిని కూడా అలవరచుకున్నారు. అయితే ఇప్పటికీ భారతీయ సంస్కృతి పట్ల మీ అంకితభావం చూస్తుంటే నాకు - మిగతా 2లో

## జడ్జిలపై విమర్శలు చేయడం ఫ్యాషన్‌గా మారింది

- జిల్లాల్లో జడ్జిలకు కనీస రక్షణ లేకుండా పోయింది
- అడ్వకేట్లు కూడా న్యాయవ్యవస్థలో భాగమే
- సుప్రీం ధర్మాసనం మండిపాటు



న్యూఢిల్లీ,మే23:జడ్జిలపై విమర్శలు చేయడం ఫ్యాషనైపోయిందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఇలాంటి ఘటనలు రోజురోజుకూ పెరుగుతుండటంపై ఆందోళన వ్యక్తం చేసింది. మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్‌లలో జడ్జిలను టార్గెట్ చేస్తున్న కేసులు పెరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేసింది. కోర్టు ధిక్కార కేసులో ఓ అడ్వొకేట్‌కు 15 రోజుల జైలు శిక్ష విధించిన కేసులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించిన జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. న్యాయమూర్తి ఎంత కఠినంగా వ్యవహరిస్తే - మిగతా 2లో

## తెలంగాణలో పదోతరగతి పరీక్షల సందడి

- ప్రశాంతంగా మొదలైన టెన్త్ పరీక్షలు
- అంబులెన్స్‌లో వచ్చి పరీక్ష రాసిన విద్యార్థి
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

హైదరాబాద్,మే23: రెండేళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 :45 వరకు కొనసాగనున్నాయి. తెలంగాణలో మొత్తం 5 లక్షల 9,275 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. - మిగతా 2లో




# హైదరాబాద్‌లో అతిపెద్ద.. ఫార్మాసిటీ

లైఫ్ సైన్సెస్ క్యాపిటల్‌గా మార్పు

దావోస్ వేదికగా మంత్రి కేటీఆర్ వెల్లడి

- హైదరాబాద్‌లో పెట్టుబడికి స్విస్‌రే అంగీకారం
- ట్విట్టర్ వేదికగా వెల్లడించిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్,మే23: ప్రపంచంలోనే అతిపెద్ద ఫార్మా క్లస్టర్ హైదరాబా÷ లో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు తెలిపారు. ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ ఫార్మా సిటీని ఏర్పాటు చేస్తున్నామని, అంతర్జాతీయ ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టుకు కేంద్రం మద్దతు లేదన్నారు. లైఫ్ సైన్సెస్.. డిజిటల్ డ్రగ్ డిస్కవరీ వైపు వెళ్తోందని, ఐటీ, ఫార్మారంగం కలిసి పని చేయాల్సి ఉంటుందన్నారు. లైఫ్ సెన్సెస్ క్యాపిటల్‌గా హైదరాబాద్ నిలిచిందని అన్నారు. స్విట్జర్లాండ్ దావోస్ వరల్డ్ ఎనామిక్స్ ఫోరం సదస్సులో కేటీఆర్ పాల్గొన్నారు. తెలంగాణలో జరిగిన లైఫ్ సెన్సెస్ అభివృద్ధిపై సదస్సులో చర్చ జరిగింది. కేటీఆర్‌తో పాటు డాక్టర్ రెడ్డీస్ ప్రతినిధి జీవీ ప్రసాద్‌రెడ్డి, పీడబ్ల్యూసీకి చెందిన మహ్మద్ అథర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కరోనా వల్ల లైఫ్ సైన్సెస్, మెడికల్‌కు ప్రాధాన్యం పెరిగిందన్నారు. మెడికల్ రంగానికి ఊతమిచ్చేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రపంచపోటీ తట్టుకోవాలంటే విప్లవాత్మకమైన సంస్కరణలు అవసరమని అభిప్రాయపడ్డారు. లైఫ్ సైన్సెస్‌లో ఇతర నగరాల కంటే - మిగతా 2లో

## కేసీఆర్‌కు చెక్ పెట్టడమే బీజేపీ లక్ష్యం

- కుటుంబ పాలనను అంతమొందించి తీరుతాం
- రాష్ట్ర ప్రజలు కూడా ఇందుకు సిద్ధంగా ఉన్నారు
- బీజేపీ సమావేశంలో తరుణ్ చుగ్, కిషన్ రెడ్డిల వ్యాఖ్యలు
- జూన్ 23 నుంచి మూడోవిడత ప్రజాసంగ్రామయాత్ర
- దేశ ప్రజలను కేసీఆర్ తప్పుదోవ పట్టించే కుట్ర
- తెలంగాణలో ఆత్మహత్యలే లేవన్నట్లుగా ప్రచారం
- ఎం తీరును ఎక్కడికక్కడ ఎండగట్టండి

2లో




## కొత్త పంచాయితీలకు పక్కా భవనాలు

- గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటు
- పంచాయితీల కోసం వేయికోట్ల కేటాయింపు
- సమీక్షలో వెల్లడించిన మంత్రి ఎర్రబెల్లి

2లో



## ప్రజానాడి




## గోదావరి డెల్టా ప్రయోజనాలకు విఘాతం

పోలవరం డెడ్ స్టోరేజీ నుంచి ఎత్తిపోతలు

అభ్యంతరం వ్యక్తం చేస్తూ బోర్డుకు ఈఎన్‌సీ లేఖ



హైదరాబాద్,మే23: గోదావరి డెల్టా ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని అభ్యంతరం వ్యక్తం చేస్తూ గోదావరి నదీ యాజమాన్య బోర్డుకు ప్రభుత్వం లేఖ రాసింది. పోలవరంపై ఏపీ ప్రతిపాదించిన ఎత్తిపోతల పథకంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ జీఆర్ఎంబీ ఛైర్మన్‌కు ఈఎన్సీ మురళీధర్ లేఖ రాశారు. పోలవరం డెడ్ స్టోరేజ్ నుంచి నీటి ఎత్తిపోతల సబబు కాదని లేఖలో ఈఎన్‌సీ పేర్కొన్నారు. తద్వారా గోదావరి డెల్టా ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని అభ్యంతరం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రాజెక్టులపై ఏపీ ప్రభుత్వం అభ్యంతరాలు చెప్తోందన్న ఈఎన్‌సీ.. తెలంగాణ ప్రాజెక్టులపై అభ్యంతరం చెప్తున్న ఏపీలో కొత్త ప్రాజెక్టులేంటని అన్నారు. దీనిపై గోదావరి యాజమాన్య బోర్డు జోక్యం చేసుకోవాలని లేఖలో కోరారు. ఏపీ విభజన చట్టానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గోదావరి నదీయాజమాన్య బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం సోమవారం లేఖ రాసింది. పోలవరంపై ఏపీ ప్రతిపాదించిన ఎత్తిపోతల - మిగతా 2లో

## ఇక్కడి రైతులను పట్టించుకోని కేసీఆర్ మర్మమేమిటో

- రెడ్డి కులం కాదు.. టైటిల్ మాత్రమే
- అందరినీ ఆదుకుని బువ్వపెట్టే కులం
- టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వ్యాఖ్య

హైదరాబాద్,మే23: ముఖ్యమంత్రి కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి...వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పంజాబ్ రైతులకు సీఎం కేసీఆర్ ఆర్థికసాయం అందజేయడంపై రేవంత మండిపడ్డారు. తెలంగాణ రైతులను కనీసం పలకరించని కేసీఆర్... పంజాబ్ - మిగతా 5లో



# భారత్, జపాన్ సహజ భాగస్వాములం

మొదటిపేజీ తరువాయి..

చాలా సంతోషంగా ఉంది' అని మోదీ ప్రవాస భారతీయులతో అన్నారు. సోమవారం ఉదయం టోక్యో చేరుకున్న మోదీకి ప్రవాస భారతీయులు ఘనస్వాగతం పలికారు. 'మోదీ మోదీ', 'వందేమాతరం', 'భారత్ మాతా కీ జై' అంటూ నినాదాలు చేశారు. వారితో కాసేపు మోదీ ముచ్చటించారు. చిన్నారులతోనూ మాట్లాడారు. వివిధ భాషల్లో స్వాగతం అని రాసిన ప్లకార్డులను చిన్నారులు పట్టుకుని మోదీకి స్వాగతం పలికారు. మరోవైపు దిగ్గజ వాణిజ్య ప్రతినిధులతో భేటీ.. అయ్యారు. టెక్స్‌టైల్స్ నుంచి ఆటోమొబైల్స్ వరకు.. అభివృద్ధి చెందుతున్న స్టార్టప్‌లకు సంబంధించి 30కి పైగా జపాన్ కంపెనీలకు చెందిన టాప్ ఎగ్జిక్యూటివ్‌లు, సీఈఓలతో ప్రధాని మోదీ సోమవారం సమావేశమయ్యారు. భారత్‌లో సులభతర వ్యాపారాన్ని మెరుగుపరచడానికి ఇటీవల



చేపట్టిన సంస్కరణల గురించి జపనీస్ వ్యాపార దిగ్గజాలకు వివరించారు. సుజుకీ మోటార్ కార్ప్ ప్రెసిడెంట్ సుజుకీ మాట్లాడుతూ.. మోదీ జపాన్ పర్యటనను భారత్–జపాన్ దౌత్య సంబంధాల 70వ వార్షికోత్సవంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణించారు. భారత ప్రధాని మోదీ సంస్కరణలు వర్ణించలేనివని, ఆయన భారతదేశాన్ని మోడల్ ల్యాండ్‌స్కేప్‌గా మార్చే సంస్కరణలను తీసుకు వస్తున్నారని అని సుజుకీ అన్నారు. క్వాడ్ నేతల శిఖరాగ్ర సదస్సులో.. జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా ఆహ్వానం మేరకు క్వాడ్ నేతల శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు రెండు రోజుల పర్యటన నిమిత్తం మోదీ జపాన్ వెళ్లారు. క్వాడ్ నేతలతో విడివిడిగా కూడా ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు. మే 24న టోక్యోలో జరిగే క్వాడ్ సదస్సుకు మోదీతో పాటు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, జపాన్ ప్రధాని కిషిదా, ఆస్ట్రేలియా నూతన ప్రధాని ఆంటోనీ అల్బనీస్ హాజరవుతారు. ఎన్ఇసి కార్పొరేషన్ ఛైర్మన్ నోబుహిరో ఎండోతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. టెలీ కమ్యూనికేషన్ రంగంలో ఎన్ఈసీ పాత్రను ప్రధాని మోదీ ప్రశంసించారు. భారత్‌లో అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీల గురించి ఎన్ఇసి ఛైర్మన్ తో మోడీ చర్చించినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. యూనిక్లో సీఈవో తదాషి యానే తో టెక్స్ టైల్ మార్కెట్, టెక్స్ టైల్ ప్రాజెక్టుల కోసం ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం కింద.. పెట్టుబడి అవకాశాల గురించి చర్చించారు. సుజుకి మోటర్ కార్పొరేషన్ సలహాదారు ఒసామ్ సుజుకీ, సాఫ్ట్ బ్యాంక్ గ్రూప్ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ మసయోషి సన్ లతో సమావేశమయ్యారు. 2022, మే 24వ తేదీ మంగళవారం క్వాడ్ సమ్మిట్ లో పాల్గొనున్నారు.

## జడ్జిలపై విమర్శలు చేయడం ఫ్యాషన్‌గా మారింది

మొదటిపేజీ తరువాయి..

అతనిపై అంత ఎక్కువ ఆరోపణలు వస్తాయని ఈ సందర్భంగా అభిప్రాయపడింది. దేశంలో జడ్జిలపై దాడులు పెరిగిపోతుండటంపై జస్టిస్ చంద్రచూడ్ ఆందోళన వ్యక్తంచేశారు. జిల్లా జడ్జిలకు కనీస భద్రత లేకుండా పోయిందని, కనీసం ఓ కానిస్టేబుల్ తో కూడా సెక్యూరిటీ కల్పించలేని పరిస్థితి ఉందని చెప్పారు. సదరు అడ్వకేట్‌కు 15రోజుల శిక్షను సమర్థించిన ధర్మాసనం..అడ్వకేట్లు కూడా చట్టం దృష్టిలో సమానమేనని అభిప్రాయపడింది. న్యాయ ప్రక్రియకు విఘాతం కలిగిస్తే వారు సైతం పరిణామాలు ఎదుర్కోక తప్పదని



హెచ్చరించింది. జడ్జిలపై ఆరోపణలు చేసే ఇలాంటి వ్యక్తులు న్యాయ వ్యవస్థకు మాయని మచ్చలాంటి వారని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

## గోదావరి డెల్టా ప్రయోజనాలకు విఘాతం

మొదటిపేజీ తరువాయి..

పథకంపై అభ్యంతరం తెలుపుతూ జీఆర్ఎంబీ చైర్మన్‌కు ఈఎన్‌సీ మురళీధర్ లేఖ రాశారు. పోలవరం డెడ్‌స్టోరేజ్ నుంచి నీటి ఎత్తిపోతల సబబుకాదని తెలిపారు. ఏపీ విభజన చట్టానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఈఎన్‌సీ కోరారు.

# హైదరాబాద్‌లో అతిపెద్ద.. ఫార్మాసిటీ

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ ముందుందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణలో మరో సంస్థ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందు కొచ్చింది. హైదరాబాద్‌లో కంపెనీ ఏర్పాటుకు స్విట్జర్లాండ్ బీమా సేవల కంపెనీ స్విస్‌రే ప్రకటించింది. ఈ మేరకు కేటీఆర్ ట్విటర్ వేదికగా తెలిపారు. రాష్ట్రంలో ఈ కంపనీ అంతర్జాతీయ కంపెనీ పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది. హైదరాబాద్‌లో తమ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు స్విట్జర్లాండ్‌కు చెందిన బీమా సేవల కంపెనీ స్విస్‌రే ప్రకటించింది. దావోస్ పెవిలియన్‌లో మంత్రి కేటీఆర్‌తో సమావేశమైన స్విస్‌రే కంపెనీ ఎండీ వెరోనికా, ప్రతినిధులు ఈ మేరకు నిర్ణయించారు. ఈ విషయాన్ని ట్విటర్ ద్వారా మంత్రి కేటీఆర్ వెల్లడించారు. హైదరాబాద్ బ్యాంకింగ్, ఫైనాన్షియల్, సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగంలోకి స్విస్‌రేకు స్వాగతమని కేటీఆర్ ట్వీట్ చేశారు. 250 మంది ఉద్యోగులతో ప్రారంభమయ్యే హైదరాబాద్ యూనిట్‌లో డేటా, డిజిటల్ కేబులిటీస్, ప్రొడక్ట్ మోడలింగ్, రిస్క్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారిస్తుందని తెలిపారు.




## కొత్త పంచాయితీలకు పక్కా భవనాలు

- గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటు
- పంచాయితీల కోసం వేయికోట్ల కేటాయింపు
- సమీక్షలో వెల్లడించిన మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్,మే23: రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు త్వరలోనే పక్కా భవనాలు, రోడ్లు, డ్రైనేజీల వ్యవస్థను ఏర్పాటు చేస్తామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చెప్పారు. ఇందుకు సీఎం కేసిఆర్ సరిపడా నిధులు ఇచ్చారని తెలిపారు. కొత్త గ్రామ పంచాయతీల భవనాలు, మౌలిక సదుపాయాల కోసం సిఎం కెసిఆర్ బడ్జెట్‌లో వెయ్యి కోట్లు పెట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం త్వరలోనే ఎస్టీ శాసన సభ్యులతో సమావేశమై ఈ అంశంపై విస్తృతంగా చర్చిస్తామని అన్నారు. అలాగే నిధుల విడుదల వంటి పలు అంశాలపై చర్చించడానికి ఆర్థికశాఖ మంత్రి హరీశ్ రావుతో త్వరలో భేటీ అవుతామని ఆయన చెప్పారు. ఎస్టీ గ్రామాల రోడ్లు, డ్రైనేజీ, కొత్త గ్రామ పంచాయతీ భవనాలు వంటి మౌలిక వసతులపై సోమవారం మంత్రి




ఎర్రబెల్లి దయాకర్ రావు పేషీలో ఆయన అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, సత్యవతి రాథోడ్, మల్లారెడ్డితో కలిసి ఆయా శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రులు మీడియాకు వివరించారు.ఆదిమ తెగల గూడాల్లో రోడ్ల కోసం పంచాయతీరాజ్ శాఖ 70 కోట్లు, గిరిజన సంక్షేమశాఖ 70 కోట్లు మొత్తం 140 కోట్లు రెడీగా ఉన్నాయి. ఇవేగాక రాష్ట్రంలోని 2400 కొత్త గ్రామ పంచాయతీల్లో భవనాల నిర్మాణం కోసం 300 కోట్లు పంచాయతీరాజ్, 300 కోట్లు గిరిజన సంక్షేమ నిధులు ఇవ?వనున్నాయన్నారు.
త్వరలోనే గిరిజన, ఆదివాసీ గూడాల్లో తండాల్లో గ్రామ పంచాయతీ భవనాలు, సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు చేపడతామని మంత్రులు వివరించారు. అయితే, ఈ నిధులు వినియోగంపై ఎస్టీ శాసన సభ్యులతో ఒక సమావేశం నిర్వహిస్తామని, అలాగే ఆర్థిక మంత్రి హరీశ్ రావుతో ఒక భేటీ ఉంటుందని మంత్రులు తెలిపారు. ఈ లోగా ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించినట్లు మంత్రులు వివరించారు.

## దేవుడిని దోచుకునే రకం కల్వకుంట్ల కుటుంబానిది

నిజామాబాద్,మే23: కల్వకుంట్ల కుటుంబం దేవుడినే దోచుకునే రకమని ఎమ్మెల్సీ కవితపై ఎంపీ అర్వింద్ విమర్శించారు. యాదాద్రి ఆలయ అభివృద్ధి పేరుతో జేబులు నింపుకున్నారని ఆరోపించారు. హిందువులకు చేసిన అన్యాయానికి కల్వకుంట్ల కుటుంబంతో క్షమాపణ చెప్పించాల్సిన బాధ్యత హిందు సమాజంపై ఉందన్నారు. భైంసా, బోధన్ లాంటి ప్రాంతాల నుంచి హిందువులను తరిమేసి... రోహింగ్యాలకు పాస్ పోర్టులు, ఆధార్ కార్డులు ఇచ్చే పరిస్థితి ప్రస్తుతం తెలంగాణాలో ఉందన్నారు. కవిత భజన చూస్తే..చూసినోడికి జీర్ణం అవుతలేదన్నారు. దసరా పండక్కి దావత్ ఇవ్వని నేతలు..రంజాన్‌కు మాత్రం ఇఫ్తార్ ఇస్తారని విమర్శించారు. శివాజీ విగ్రహం పెడితే అడ్డుకుంటూ..కేసులు పెడుతున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో హిందువులకు రక్షణ లేదన్నారు.

## కేసీఆర్‌కు చెక్ పెట్టడమే బీజేపీ లక్ష్యం

- కుటుంబ పాలనను అంతమొందించి తీరుతాం
- రాష్ట్ర ప్రజలు కూడా ఇందుకు సిద్దంగా ఉన్నారు
- బీజేపీ సమావేశంలో తరుణ్ చుగ్, కిషన్ రెడ్డిల వ్యాఖ్యలు
- జూన్ 23 నుంచి మూడోవిడత ప్రజాసంగ్రామయాత్ర
- దేశ ప్రజలను కేసీఆర్ తప్పుదోవ పట్టించే కుట్ర
- తెలంగాణలో ఆత్మహత్యలే లేవన్నట్లుగా ప్రచారం
- ఎం తీరును ఎక్కడికక్కడ ఎండగట్టండి

హైదరాబాద్,మే23: కేసీఆర్‌కు చెక్ పెట్టడమే తెలంగాణెళి బీజేపీ లక్ష్యం తెలంగాణ బీజేపీ ఇన్ ఛార్జ్ తరుణ్‌చుగ్ పేర్కొన్నారు. రైతులను కేసీఆర్ మోసం చేశారని తరుణ్‌చుగ్ ఆరోపించారు.తెలంగాణలో టీఆర్ఎస్ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతతో వున్నారని చెప్పారు. బిజెపి కార్యాలయంలో జరిగిన పార్టీ కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, ఇతరపార్టీముఖ్య నేతల సమావేశం జరిగింది. ఇందులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఓబిసి మోర్చా ఛైర్మన్ లక్ష్మణ్, ఎమ్మెల్యేలు ఈటెల రాజేందర్, రాజాసింగ్, పార్టీ అధ్యక్షుడు బండిసంజయ్, పార్టీ కార్యదర్ శివప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. బండి సంజయ్ మూడో విడత యాత్ర,ప్రధాని హైదరాబాద్ పర్యటన తదితర అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా తరుణ్ చుగ్ మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.బీజేపీ సర్కార్ రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. వ్యక్తి, కుటుంబం కోసం కాదు.. దేశం కోసమే బీజేపీ పనిచేస్తుందని తరుణ్‌చుగ్ పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబ పాలనను జనం అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. తండ్రీ కొడుకుల పాలనపై ప్రజలకు విశ్వాసం పోయిందని అన్నారు. రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో అన్నదాతలను ఆదుకోని కేసీఆర్.. పంజాబ్ రైతులకు సాయం చేసేందుకు వెళ్లడాన్ని ఆయన తప్పుబట్టారు. దేశ ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకు వంద మంది కేసీఆర్ లు వచ్చినా మోడీని ఏం చేయలేరని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. 2024లోనూ మోడీ సర్కారు మళ్లీ అధికారం చేపడుతుందని జోస్యం చెప్పారు. సైన్స్ సిటీ నిర్మాణం కోసం 25 ఎకరాలు ఇవ్వమని కోరినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, రైల్వే ప్రాజెక్టులకు భూ సేకరణ చేయకపోవడంతో నిర్లక్ష్యంగా ఎక్కడికక్కడ సీఎం తీరును ఎండగట్టాలి, ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలి. రాష్ట్రంలో ఇటీవల రాష్ట్రంలో మూడు బహిరంగ సభలు జరిగాయని అందులో టీఆర్ఎస్ ప్లీనరీ, రాహుల్ గాంధీ సభ, ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభలు ప్రధానమైనవి. ఈ మూడు సభలను చూసిన ప్రజలు ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ



వ్యవహరిస్తున్నం దునే పనులు ముందుకుసాగడంలేదని విమర్శించారు. బీజేపీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా అందరూ పనిచేయాలని పిలుపునిచ్చిన కిషన్ రెడ్డి.. కుటుంబ పాలనను కూకుటివేళ్లతో పెకిలించి వేస్తామని వార్నింగ్ ఇచ్చారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్. బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశంలో బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజలను కేసీఆర్ తప్పుదోవ పట్టించే కుట్ర జరుగుతోంది. తెలంగాణలో ఆత్మహత్యలే లేవన్నట్లుగా ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్ వక్రభాష్యాన్ని చూసి జనం అసహ్యించుకుంటున్నారు. సీఎం తీరును ఎక్కడికక్కడ ఎండగట్టండి. జూన్ 23 నుండి మూడో విడత 'ప్రజా సంగ్రామ యాత్ర' ప్రారంభం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీ, పంజాబ్ పోయి దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడుతున్నారు. అబద్దాలను నిజాలుగా వల్లించే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణలో రైతులు, ఆర్టీసీ కార్మికులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, ఇంటర్మీడియట్ విద్యార్థులు అసలు ఆత్మహత్యలే చేసుకోవడం లేదని, రాష్ట్రమంతా ఏ సమస్యా లేకుండా ప్రశాంతంగా ఉందన్నట్లుగా వక్రభాష్యం చెబుతున్నాడన్నారు.ఈ విషయంలో జిల్లా అధ్యక్షులు, ఇన్‌ఛార్జిలు, రాష్ట్ర నాయకులంతా అధికారంలోకి రావడం ఖాయమని భావిస్తున్నారు. ఇటీవల మూడు ప్రముఖ సర్వే సంస్థలు రాష్ట్రవ్యాప్తంగా సర్వే నిర్వహిస్తే ఇదే విషయం వెల్లడైంది. ఆ నివేదికలో టీఆర్ఎస్, కాంగ్రెస్ పరిస్థితి అధ్వానంగా ఉందని, బీజేపీ గ్రాఫ్ విపరీతంగా పెరిగినట్లు తేలింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా వ్యాట్ తగ్గించి ప్రజలకు తక్కువ ధరకు పెట్రోలు, డీజిల్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలి. జిల్లా అధ్యక్షులు, ఇంఛార్జీలు మరింత యాక్టివ్ గా పనిచేయాలని, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా తక్షణమే స్పందిస్తూ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు బండి సంజయ్. ఈనెలాఖరు నాటికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం ఏర్పాటై 8 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మే 30 నుండి జూన్ 14 వరకు మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలతోపాటు సుపరిపాలనపై పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలోని ప్రతి గడప గడపకూ వెళ్లి మోదీ ప్రభుత్వ హయాంలో సాధించిన విజయాలతోపాటు అవినీతి, అక్రమాలకు తావులేకుండా సుపరిపాలన అందించిన తీరు, భారత్ ను విశ్వగురుగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషిని వివరించాలన్నారు.

## తెలంగాణలో పదోతరగతి పరీక్షల సందడి

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర వ్యాప్తంగా 2,861 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఎగ్జామ్ హాల్ లోకి 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతిస్తామని అధికారులు తెలిపారు. ఈ క్రమంలో రెండేళ్ల విరామం తరవాత విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. కరోనా కారణంగా రెండేండ్ల తర్వాత మొదటిసారిగా ప్రత్యక్షంగా పరీక్షలు జరుగుతున్నాయి. దీంతో పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రుల సందడి నెలకొన్నది. రాష్ట్రవ్యాప్తంగా 2,861 కేంద్రాల్లో పరీక్షలను ఏర్పాటు చేశారు. 5,08,110 మంది రెగ్యులర్, 1,165 మంది ప్రైవేట్ కలిపి మొత్తం 5,09,275 విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి ఉదయం 8.30 గంటల నుంచి అనుమతించారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినవారిని కూడా అనుమతించారు. పరీక్షా కేంద్రాలకు గంటముందే చేరుకున్న విద్యార్థులను ఉపాధ్యాయులు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అనుమతించారు. పరీక్షా కేంద్రాల్లో కరోనా నిబంధనలను అమలు చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 240 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలకు మొత్తం 42003 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్షా సెంటర్ల వద్ద పోలీసులు 144 సెక్షన్ విధించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్నపత్రాలను ఓపెన్ చేస్తున్నారు. జిల్లాలోని మిర్యాలగూడ బకల్వాడ పదో తరగతి పరీక్ష కేంద్రానికి గౌతమ్ అనే విద్యార్థి అంబులెన్స్‌లో వచ్చి పరీక్షకు హాజరయ్యాడు. ఇటీవల రోడ్డు ప్రమాదం కారణంగా డాక్టర్లు గౌతమ్ కాలుకు సర్జరీ చేశారు. పదో తరగతి పరీక్షలు రాయాలన్న తపనతో ఉన్న విద్యార్థి గౌతమ్... సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం సజ్జాపురం నుంచి అంబులెన్స్‌లో పరీక్షా కేంద్రానికి వచ్చాడు. విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి ఉదయం 8.30 గంటల నుంచి అనుమతిస్తున్నారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినవారిని కూడా అనుమతించారు. పరీక్షా కేంద్రాలకు గంటముందే చేరుకున్న విద్యార్థులను ఉపాధ్యాయులు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అనుమతించారు. పరీక్షా కేంద్రాల్లో కరోనా నిబంధనలను అమలు చేస్తున్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 104 కేంద్రాలు ఏర్పాటు చేయగా... 17,543 మంది విద్యార్థులు హాజరుకానున్నారు..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా...75 కేంద్రాలు ఏర్పాటు చేయగా 13,435 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. 23వ తేదీనుంచి జూన 1వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. కొవిడ్ నేపథ్యంలో రెండేళ్ల విరామం తర్వాత నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షలకు విద్యాశాఖ అధికారులు
పూర్తిగా చర్యలు తీసుకున్నారు. సాధారణంగా ఏటా పదో తరగతి వార్షిక పరీక్షలు 11పేపర్లు రాయాల్సి ఉండగా కొవిడ్ కారణంగా ఈసారి వాటిని ఆరు పేపర్లకు కుదించారు. ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.45వరకు మూడుగంటల 15నిమిషాలపాటు పరీక్ష సమయంగా నిర్ణయించారు. ఉదయం 9.30 గంటలకు పరీక్ష ప్రారంభమయ్యింది. పరీక్ష ప్రారంభమైన తరువాత 5నిమిషాల వరకు విద్యార్థులకు అనుమతి ఇచ్చారు. వేసవి ఎండలు తీవ్రంగా ఉండడంతో పరీక్ష కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీటి ఏర్పాట్లు చేశారు. ప్రతి పరీక్ష కేద్రంలో ఒక ఏఎన్ఎం, ఆశా కార్యకర్త అందుబాటులో ఉంచారు. అనారోగ్య
సమస్యలు ఉన్న విద్యార్థులు పరీక్ష రాయడానికి ప్రతి కేంద్రంలో ఓ ప్రత్యేక గదిని ఏర్పాటు చేసారు. పరీక్షల సమయానికి అనుగుణంగా బస్సులు



నడిపేలా ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేశారు. హాల్‌టికెట్‌ను కండక్టర్‌కు చూపిస్తే ఉచిత ప్రయాణానికి అనుమతించారు. ఖమ్మం జిల్లాలో 104 కేంద్రాలు.. 17,726 మంది విద్యార్థులుఖమ్మం జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు గురుకుల, కస్తూర్బా, ఆదర్శ పాఠశాలల విద్యార్థులు మొత్తం 17,726మంది పరీక్ష రాయనుండడంతో వారికోసం 104పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. భద్రాద్రి జిల్లాలో 13,419 మంది విద్యార్థులు భద్రాద్రి జిల్లాలో 75పరీక్షా కేంద్రాల ద్వారా మొత్తం 13,419మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. వారిలో 13,332 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా 87మంది ఫెయిల్ అయిన విద్యార్థులు. పరీక్షల నిర్వహణకు జిల్లాను 35జోన్లుగా విభజించారు. 75సిట్టింగ్ స్క్వాడ్‌లు, ఐదు ÷÷-లయింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేశారు. మొత్తం 1,027 ఇన్విజిలేటర్లను నియమించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలుచేస్తున్నారు. ప్రశ్నపత్రాల లీకేజీకి ఆస్కారం లేకుండా ఏర్పాట్లు చేపట్టారు. పరీక్షల నిర్వహణలో విద్యాశాఖతోపాటు ట్రెజరీ, రెవెన్యూ, పోలీసు, పోస్టల్, ఏపీఎ?సఆర్టీసీ, ట్రాన్స్‌కో, వైద్య, ఆరోగ్య శాఖ, తదితర అన్ని విభాగాలను సమన్వయం చేసి ఎక్కడా సమస్యలు లేకుండా చర్యలు తీసుకున్నారు.

# 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

**- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

**హుస్నాబాద్ మే 23 (ప్రజామంటలు):** సిద్దిపేట్ జిల్లా హుస్నాబాద్ నియోజవర్గం స్థాయిలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు శుభాశీస్సులు తెలిపారు.



ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ 100% ఉత్తీర్ణత సాధించాలని ప్రత్యేక తరగతులు నిర్వహించామని తెలిపారు. ఇందుకు జిల్లా యంత్రాంగానికి అన్ని వసతులు కల్పించామని ఆదేశాలు జారీ చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా చూడాలని అధికారులను కోరారు.

# ములుకనూర్ ఎస్సైగా ప్రవీణ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

**భీమదేవరపల్లి మే 23 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని ములుకనూర్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా ఏ. ప్రవీణ్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు.



ఈయన తొలుత కమలాపూర్ మండలంలో ఎస్సైగా విధులు నిర్వర్తించారు. అనంతరం ఇటీవల సీపీ తరుణ్ జోషి ఆదేశానుసారం జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా ములుకనూర్ స్టేషన్ రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ మాట్లాడుతూ, మండల పరిధిలో ఎటువంటి పేకాట, గుట్కా, అంబర్ లాంటి ప్రభుత్వ నిషేధిత ఉత్పత్తులను ఉపేక్షించేది లేదన్నారు. కాలేజీల సమీపంలో బందోబస్తును ఏర్పాటు చేస్తానని, ఈవ్ టీజింగ్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామన్నారు. ములుకనూర్ మెయిన్ సెంటర్లలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉన్నచోట అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనదారులు హెల్మెట్, సంబంధిత వాహన పత్రాలు కలిగి ఉండాలని లేని యెడల అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరించారు.

# నిఘా నేత్రాల నీడలో పదో తరగతి పరీక్షలు

**హుస్నాబాద్ మే 23 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో కరోనా ప్రభావంతో రెండు సంవత్సరాల తర్వాత 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. హుస్నాబాద్ పట్టణంలోని 4 పరీక్ష కేంద్రాల్లో అధికారులు అన్ని



ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు అరగంట ముందే చేరుకున్నారు. ఈసారి పరీక్షలను నిఘా నేత్రాల నీడలో నిర్వహిస్తుండడం గమనార్హం. పరీక్ష సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఏదైనా అస్వస్థత కలిగితే వెంటనే ప్రాథమిక చికిత్స అందించేలా మెడికల్ కిట్లను, ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతించకూడదని విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చెయ్యగా, పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకొని తమ హాల్ టికెట్ నెంబర్లు, గదులను సరిచూసుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్టు హుస్నాబాద్ సీ.ఐ. రఘుపతి రెడ్డి, ఎస్.ఐ. శ్రీధర్ తెలిపారు.



హైదరాబాద్, మాసబ్ ట్యాంక్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 3 కోట్ల వ్యయంతో నిర్మించిన ఎస్సి, ఎస్టి విద్యార్థుల వసతి గృహాన్ని హోం మంత్రి మహమూద్ అలీ తో కలిసి ప్రారంభించిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

# పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ ఆర్ వి కర్ణన్

**కరీంనగర్ మే 23 (ప్రజామంటలు):** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో సీసీ కెమెరాల నిఘాలో పరీక్షల నిర్వహణతోపాటు అపూర్వ ఏర్పాట్ల మధ్య రెండేళ్ల విరామం తర్వాత సెకండరీ స్కూల్ సర్టిఫికెట్ (ఎస్ఎస్సి) పరీక్షలు సోమవారం



ప్రారంభమయ్యాయి. 2020 సంవత్సరంలో ప్రాణాంతకమైన కోవిడ్-19 వ్యాప్తి చెందడంతో, మహమ్మారి మరియు లాక్‌డౌన్ వ్యాప్తి చెందడంతో ప్రభుత్వం రెండు పరీక్షలను నిర్వహించిన తర్వాత పరీక్షలను రద్దు చేసింది. వైరస్ వ్యాప్తి మరియు లాక్‌డౌన్ తర్వాత ప్రభుత్వం 2021లో పరీక్షలను నిర్వహించలేదు. రెండేళ్ల విరామం తర్వాత ప్రభుత్వం ఎస్ఎస్సీ పరీక్షలను నిర్వహిస్తోంది. కరీంనగర్ పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్, వాణినికేతన్ పాఠశాలలోని కేంద్రాలను డీఈవో జనార్దన్ రావుతో కలిసి కలెక్టర్ ఆర్వీ కర్ణన్ పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు తీసుకురావద్దని ఇన్విజిలేటర్లు, విద్యార్థులకు సూచించారు. ఇన్విజిలేటర్లు, విద్యార్థులు ముఖానికి మాస్క్ ధరించాలని సూచించారు. కేంద్రంలో తాగునీరు, వైద్య శిబిరాలను ఆయన పరిశీలించారు. కొత్తపల్లి మండలంలోని ఎస్.ఎస్.సి. పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, కరీంనగర్ ఆర్డీఓ ఆనంద్ కుమార్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

# ప్రారంభమైన పది పరీక్షలు....

**ఉదయాన్నే సెంటర్ల వద్ద బారులు తీరిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు**

**విద్యార్థులకు సెంటర్ల వద్ద పలు సూచనలు చేసిన ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులు ...**

**సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు**

**చిగురుమామిడి మే 23 ( ప్రజామంటలు):** మండలంలోని 17 గ్రామాలకు 3 పదవ తరగతి పరీక్ష సెంటర్లను కేటాయించారు.



చిగురుమామిడి జూనియర్ కాలేజీలో 140 విద్యార్థులు చిగురుమామిడి ప్రభుత్వ పాఠశాలలో 81 మంది విద్యార్థులు ఇందుర్తి ప్రభుత్వ పాఠశాలలో 72 మంది విద్యార్థులు పరీక్ష సెంటర్లకు విద్యార్థులు హాజరయ్యారు. మొదటి రోజు ప్రశాంత వాతావరణంలో పదోతరగతి పరీక్షలు రాయడానికి కి సెంటర్ల వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాధికారి విజయలక్ష్మి తెలిపారు. సెంటర్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ను అమలు చేసినట్లు సెంటర్లకు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. మొదటి రోజు పరీక్షలు రాయడానికి విద్యార్థులు రావడంతో ఉదయం నుండే వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రామ ప్రజాప్రతినిధులు సెంటర్ వద్దకు చేరుకొని విద్యార్థులకు పలు సూచనలు చేస్తూ పరీక్ష రాసే విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు. ఉదయం తొమ్మిదిన్నర గంటలకు నుండి పరీక్షలు ప్రారంభమయ్యాయి. సెంటర్ లోపలికి అరగంట ముందు విద్యార్థులను ఇన్విజిలేటర్లు చెక్ చేసి లోపలికి పంపించడం జరిగింది.

# హిందువుల ఐక్యత, సంఘటిత శక్తి చాటుదాం

**హిందూ ఏక్తా యాత్ర విజయవంతానికి కదులుదాం**

**చిగురుమామిడి మే 23 ( ప్రజామంటలు):** హనుమాన్ జన్మ దినోత్సవ సందర్భంగా ఈనెల 25న కరీంనగర్ లో తలపెట్టిన



హిందూ ఏక్తాయాత్ర తో హిందువుల ఐక్యత ,సంఘటిత శక్తి చాటడానికి ,హిందూ ప్రజలందరూ,స్వచ్ఛందంగా కదలి వచ్చి విజయవంతం చేయాలని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు దురిశెట్టి సంపత్ కుమార్ పిలుపునిచ్చారు. హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయాలని పిలుపునిస్తూ సోమవారం చిగురుమామిడి మండలం సుందరగిరిలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్థానిక ప్రజలు, బిజెపి శ్రేణులతో సమావేశం నిర్వహించి కరోనా పరిస్థితులతో గత రెండు సంవత్సరాలుగా కరీంనగర్‌లో హిందూ ఏక్తా యాత్ర నిర్వహించలేక పోయారని, ప్రస్తుతం పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున హిందూ ఏక్తా యాత్ర ఘనంగా నిర్వహించడానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ బండి సంజయ్ కుమార్ తగిన ఏర్పాట్లు చేస్తున్నారని, జిల్లా వ్యాప్తంగా కనివిని ఎరుగని రీతిలో హిందూ ఏక్తా యాత్ర కు ప్రజలంతా స్వచ్ఛందంగా తరలి వస్తున్నారని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల హిందూ బంధువులు, దేవాలయ కమిటీ బాధ్యులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు కరీంనగర్ పట్టణంలో ని వైశ్య భవన్ వద్ద 25వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు స్వచ్ఛందంగా తరలి వచ్చే విధంగా బీజేపీ శ్రేణులు తగిన అవగాహన కల్పించి, కార్యక్రమానికి రప్పించడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ క్లబ్ సభ్యులు శ్రీమూర్తి సతీష్, బాకాం ఆదర్శ్ కుమార్, తాల్లపెల్లి శ్రీనివాస్, ఎర్రోజు సాయి క్రిష్ణ, తులయాల వెంకటేశ్వర్లు, పేసరి పర్శరములు, గొట్టిపర్తి రాజశేఖర్, గిరబోయిన రవీందర్, బోల్లబత్తినీ మనిదీప్, కవాటిశ్రీనివాస్, కత్తుల మహేష్, ఆవుల కుమార్ (నితీష్), పత్తెం సాగర్, జీలప్రశాంత్, కక్కర్ల క్రిష్ణ, తాల్లపెల్లి అంజి, చందు, మెడబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

# 'పద్మశ్రీ' వనజీవి రామయ్యను పరామర్శించిన వాస్వీక్ పౌండేషన్

**జనగామ మే 23 (ప్రజామంటలు):** గవర్నమెంట్ హాస్పిటల్ ఖమ్మంలో చికిత్స పొందుతున్న పద్మశ్రీ వనజీవి రామయ్యను వాస్వీక్ పౌండేషన్ బృందం పరామర్శించింది.

గత 60 ఏళ్లుగా కోటికి పైగా మొక్కలు నాటి కేంద్ర



ప్రభుత్వం నుండి పద్మశ్రీ అవార్డు పొందిన వనజీవి దరిపల్లి రామయ్య ఇటీవల కాలికి దెబ్బతగిలి హాస్పిటల్లో ఉండటం బాధాకరమైన విషయం అని వారు త్వరగా కోలుకొని మరలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా కొనసాగించాలని, జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కట్కూర్ గ్రామ వాసి, వాస్వీక్ పౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ ప్రజాపతి అన్నారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్. వెంకట అప్పారావు మాట్లాడుతూ... వనజీవి రామయ్య పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే మహోన్నత వ్యక్తి వారిని కాపాడుకోవడం మన బాధ్యత అని చెబుతూ కొంత ఆర్థిక సహాయాన్ని శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా వనజీవి రామయ్యకి అందించారు. అలాగే వైస్ చైర్మన్ దాసారం రాజు శ్రీ మల్లమాంబ శాలివాహన సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ, వేలాద్రి, సి. హెచ్. జనార్దన్ రావు, సెగ్గెం కిరణ్ తదితరులు వనజీవి రామయ్య తో పాటు వారి సతీమణి జానకి ని కూడా పరామర్శించి యోగ క్షేమాలు తెలుసుకున్నారు.

# పెట్రోల్ మరియు డీజిల్‌పై ట్యాక్స్ తగ్గించిన ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు

**హనుమకొండ జిల్లా కార్యదర్శి: మాచర్ల కుమార్ గౌడ్**

**భీమదేవరపల్లి మే 23 (ప్రజామంటలు):** ప్రపంచ మార్కెట్లో రోజురోజుకు పెరుగుతున్న ముడి చమురు బ్యారెల్ ధర వల్ల దేశ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గమనించిన నరేంద్ర మోడీ ప్రభుత్వం సామాన్య ప్రజలకు ఊరట కలిగించే విధంగా రెండవసారి కూడా పెట్రోల్ పై 8:00 రూ.లు డిజిల్ పై 6:00 రూ.లు తగ్గించారని హనుమకొండ బీజేపీ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్ గౌడ్ తెలిపారు. అయితే క్షేత్రస్థాయిలో పెట్రోల్ ధర లీటర్ కి రూ. 9.50 డీజిల్ ధర 7:00 రూపాయల చొప్పున తగ్గినట్లు తెలిపారు. పీ.ఎం. ఉజ్వల యోజన కింద పేద ప్రజలకు ఒక్కొక్క గ్యాస్ సిలిండర్



పైన 200 రూ.ల చొప్పున తగ్గనున్నట్లు తెలిపారు. అలాగే ప్లాస్టిక్ మరియు ముడిసరుకు స్టీల్ పైన కూడా దిగుమతి సుంకాన్ని తగ్గిస్తున్నారని అన్నారు. ప్రధాని నిర్ణయంపై దేశ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు, బస్సు రవాణా చార్జీలు, రిజిస్ట్రేషన్, వాహనాల లైఫ్ టాక్స్ మరియు మద్యంపైన కూడా అధిక మొత్తంలో ధరలు పెంచి ప్రజల నుండి ముక్కుపిండి వసూలు చేస్తుందని విమర్శించారు. ధరలను సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా ధరలు తగ్గించాలని డిమాండ్ చేసారు.

# గాంధీలో అందుబాటులో క్యాథ్ ల్యాబ్, ఎమ్.ఆర్.ఐ. స్కానింగ్ ప్రారంభించిన మంత్రులు హరీష్, తలసాని

**సికింద్రాబాద్ మే 23 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రుల్లో నూతనంగా రూ 13 కోట్లతో ఆధునిక ఎమ్.ఆర్.ఐ. స్కానింగ్, రూ 9 కోట్లతో ఏర్పాటు చేసిన క్యాథ్ ల్యాబ్ లను మంత్రులు హరీశ్రావు, తలసాని శ్రీనివాస యాదవ్ లు ఆదివారం ప్రారంభించారు. అలాగే డైట్ క్యాంటీన్ కొత్త భవనం పనులకు భూమిపూజ చేశారు. 20 వేల కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన కొత్త ఆక్సిజన్ ట్యాంక్ లను మంత్రులు ప్రారంభించారు.

**వార్డుల్లో మంత్రి పర్యటన - పేషంట్లతో మాట.. ముచ్చట :**

ఈసందర్బంగా మంత్రులు ఆసుపత్రుల్లోని ఐసీయూ, ఎమర్జెన్సీ, జనరల్ వార్డులన్నీ కలియ తిరిగి చికిత్స పొందుతున్న పేషంట్లతో మాట్లాడారు. ఆసుపత్రిలో వైద్యం ఎలా ఉంది..? సమస్యలు ఏమైన ఉన్నాయా?.. మందులను ఇస్తున్నారా? భోజనం ఎలా ఉంది..? ఏ ఊరు మీది..? మీ అనారోగ్య సమస్య ఏంటి..? అన్న ప్రశ్నలను అడిగిన హరీష్ రావు పేషంట్ల సహాయకుల నుంచి సమాదానాలు రాబట్టారు. డాక్టర్లు బాగానే చూసుకుంటున్నారని, వైద్యం బాగుందని వారు మంత్రితో చెప్పారు. అలాగే ప్రతిరోజు డైట్ క్యాంటీన్ నుంచి తమకు సమయానికి ఆహారం ఇస్తున్నారని, భోజనం బాగుందని పేషంట్లు, వారి అటెండెన్స్ మంత్రికి చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సెన్, టీ.ఎస్.ఎమ్.ఎస్.ఐ.డీ.సీ చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్, డీ.ఎమ్.ఈ డా. కె. రమేశ్ రెడ్డి, గాంధీ సూపరింటెండెంట్ ప్రొ.రాజారావు, ఆర్.ఎమ్.వో-1 డా. జయకృష్ణ, నోడల్ అధికారి డా. ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

**భీమదేవరపల్లి మే 23 (ప్రజామంటలు):** భీమదేవరపల్లి మండల కేంద్రంలోని కొప్పూర్ గ్రామ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాంపెల్లి మోగిలి (60) మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. వారి కథనం ప్రకారం మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన మొగిలి గాంధీనగర్ నుంచి బైక్‌పై వస్తుండగా ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. మొగిలి కింద పడిపోవడంతో తలకు బలమైన గాయం కావడంతో ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచాడు.






కరీంనగర్ రూరల్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మంత్రి గంగుల కమలాకర్ ను తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసిన తాండ్ర కరుణాకర్ రావు, ఏసీపీ టౌన్ ఏసీపీ తుల శ్రీనివాస్ రావు, మానకొండూర్ సి.ఐ. కృష్ణారెడ్డి.



జనగామ జిల్లా కేంద్రంలోని జిల్లా సమికృత భవన సముదాయంలో జనగామ జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ సి. హెచ్ శివలింగయ్య కి త్రైత శకం 44 తెలుగు క్యాలెండర్ ను అందించిన ప్రబోధ సేవ సమితి జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్.



జగిత్యాల జిల్లా కంపౌండర్ యూనియన్ అసోసియేషన్ తరపున అధ్యక్షులు గుండు సుధాకర్ జనరల్ సెక్రటరీ అరెల్లి అజయ్ కుమార్ కమిటీ మెంబెర్స్ భూమేష్ నగేష్ అభిరామ్ శ్రీనివాస్ బాలకృష్ణ దినేష్ రాజేష్ జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది. వారిని అభినందించిన చైర్పర్సన్.

## చెన్నైలో జరిగిన జీవ వైవిధ్య సదస్సులలో పాల్గొన్న జనగామ యాజమాన్య కమిటి సభ్యురాలు చెంచారపు పల్లవి

**జనగామ మే 23 (ప్రజామంటలు):** చెన్నైలో జరిగిన జీవ వైవిధ్య సదస్సులలో జనగామ జీవ వైవిధ్య యాజమాన్య కమిటి సభ్యురాలు చెంచారపు పల్లవి పాల్గొన్నారు. జీవ వైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించు కుని తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై నగరంలో అన్ని రాష్ట్రాల నుండి ప్రతినిధులకు "కలైవనర్ అరంగం" ఆడిటోరియం లో నిర్వహించిన ఎగ్జిబిషన్, సదస్సులో జనగామ జీవ వైవిధ్య యాజమాన్య కమిటీ చైర్మన్ పోకల జమున ఆధ్వర్యంలో జనగామ జీవ వైవిధ్య యాజమాన్య కమిటీ సభ్యురాలు చెంచారపు పల్లవి (కవిత) పాల్గొన్నారు. సేంద్రియ ఎరువుల తయారిపై స్టాల్ ను కేంద్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి భూపెందర్ యాదవ్, సహాయ మంత్రి అశ్విని చావల్ స్టాల్ ను పరిశీలించారు.



# పట్టణములో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, చైర్ పర్సన్

**జగిత్యాల మే 23 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ 1,39,40,23,24 వార్డులలో ఒక కోటి ముప్పై లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. ఈ కార్యక్రమంలో స్థానిక



కౌన్సిలర్ లు కూసరి అనిల్, ఆవారి శివ కేసరి బాబు, సమిండ్ల వాణి శ్రీనివాస్, జుంబర్తి రాజ్ కుమార్, గుర్రం రాము, కమిషనర్ స్వరూప రాణి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,ఉపాధ్యక్షులు దుమాల రాజ్ కుమార్, ఒల్లెం మల్లేశం, కౌన్సిలర్ లు కూతురు రాజేష్, పాంబాల రామ్ కుమార్, లత జగన్,బాలే లత శంకర్, బండారి రజనీ నరేందర్,వల్లేపు రేణుక మొగిలి,బోడ్ల జగదీష్, యూత్ అధ్యక్షుడు గిరి,యూత్ ప్రధాన కార్యదర్శి శరత్ రావు,తెరాసవి పట్టణ అధ్యక్షుడు ఆరిఫ్, మహిళ విభాగం కచ్చు లత, పట్టణ కార్యదర్శి బోయినపల్లి ప్రశాంత్ రావు, ఎఫ్సి ఎస్ డైరెక్టర్ ఆరుముళ్ళ పవన్, నాయకులు చందా పృథ్వీ, కూతురు శేఖర్, నిరంజన్, మల్లారెడ్డి, సుమన్ రావు, టీఆరెఎస్ కార్మిక సంఘం నాయకులు పవన్, ఏనుగుల రాజు, జుంబర్తి శంకర్, గుమ్ముల అంజయ్య, నచ్చుపల్లి రెడ్డి, క్రాంతి, డిఈ రాజేశ్వర్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వెన్కపల్లి సైదాపూర్ ఎస్ఐగా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ జున్ను ఆరోగ్యం ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన వెన్కపల్లి సర్పంచ్ కొండ గణేష్



# పెంచింది కొండంత..తగ్గించింది పిసరంత !

పెట్రోల్, డీజిల్‌తోపాటు వంట గ్యాస్ ధరలను భారీగా పెంచుకుంటూ పోయిన కేంద్ర ప్రభుత్వం.. కండి తుడుపు చర్యగా ధరలను స్వల్పంగా తగ్గించింది. కేంద్రం పెట్రోల్‌పై రూ.8, డీజిల్‌పై రూ.6 మేర ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించిన సంగతి తెలిసిందే. పెంచింది కొండంత అయితే తగగ్గించింది మాత్రం పిసరంత అని చెప్పుకోక తప్పదు.పైగా తగ్గింపు వల్ల లక్షకోట్లు నష్టపోవాల్సివస్తుందన్న నిర్మలాసీతారామన్ వ్యాఖ్యలు దారుణం కాక మరోటి కాదు. అయినా ఇప్పటికీ పెట్రో ధరలు సామాన్యుడిపై పెను భారాన్ని మోపేలానే ఉన్నాయి. పలుమార్లు పెంచిన కేంద్రం ఒక్కసారి స్వల్పంగా తగ్గించడంతో ధరలు అదుపులోకి రావు. నిజానికి ధరలు తగగ్గించి ప్రజలకు అందుబాటులో ఉండకుండా టాక్స్‌ల పేరుతో ప్రభుత్వమే వ్యాపారం చేయడం దారుణంకాక మరోటి కాదు. పన్నుల హేతుబద్దీకరణ జరగాలి. పన్నులును వ్యాపారదృష్టితో కాకుండా ప్రజల కోణంలో విధించేలా ఉండాలి. అధికారం ఉందికదా అని ఎడాపెడా పన్నులు విధిస్తే నష్టపోయేది ప్రజలు మాత్రమే. పాలకులు తమ జల్సాలను, అవినీతిని తగ్గించుకుంటే ప్రజలకు పన్నుల భారం పడదు. కానీ వారు తమ విలాసాల కోసం ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులను వాడే స్తున్నారు. పథకాల పేరుతో పందేరం చేస్తున్నారు. విమర్శలు చేస్తున్న వారు కూడా ఈ విషయం గుర్తించాలి. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు కారణం ఏంటి? దానికి బాధ్యులు ఎవరు? ముందుగా ధరలు పెంచింది ఎవరు? ఇప్పుడు తగ్గింపు పేరుతో ప్రజలను మోసం చేస్తుంది ఎవరు? అంటూ కెటిఆర్ ప్రశ్నించారు. మోదీ ప్రధాని కాకముందు.. అయ్యాక.. క్రూడాయిల్ ధరలు తగ్గాయి కానీ పెరుగ లేదని, అయినా ధరలు మాత్రం భారీగా ఎందుకు పెరిగాయని నిలదీశారు. 'మే 2014, మే 2022లో క్రూడ్ ఆయిల్ ధర ఏ మాత్రం పెరగలేదు. కానీ, అప్పుడు లీటర్ పెట్రోల్ ధర రూ.70 ఉంటే ఇప్పుడు రూ.120కి చేరింది. తెలంగాణలో వ్యాట్ అప్పడూ, ఇప్పుడూ ఏ మాత్రం మారలేదు. మరి ధరలు పెరిగేందుకు కారణం ఏంటి? దీనికి బాధ్యులు ఎవరు? స్పెషల్ అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ, రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ సెస్, అగ్రికల్చర్ అండ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ సెస్ ఇవన్నీ ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వం విధించిన పెంపులో భాగమే. ఈ పన్నుల్లో దేనిలోనూ రాష్ట్రాలకు పైసా వాటా కూడా లేదు. కేంద్రం ఈ సెస్‌ను రద్దు చేస్తే ఇంధన ధరలు 2014 నాటి స్థాయికి చేరుకుంటాయి' అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. మోదీ ప్రధాని కాకముందు, అయ్యాక ధరల వివరాలను షేర్ చేశారు. నిజంగానే కెటిఆర్‌కు మంచి ఉద్దేశం ఉంటే విద్యుత్ ఛార్జీలు, భూముల ధరలు పెంచడం, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచడం, వైన్స్ ధరలు పెంచడం, ఇంటిపన్నుల ను పెండం వంటి వాటిపైనా చర్చించాలి. పాలకులు కేంద్రంలో,రాష్ట్రంలో ఎక్కడయినా పెండం తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. విమర్శలు చేస్తున్న కెటిఆర్ తెలంగాణ లో పన్నుల విధానంపై సమీక్షించుకోవాలి. ఇదిలావుంటే పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో... అధికార, ప్రతిపక్ష పార్టీలు మాటల యుద్దానికి దిగాయి. పన్నుల తగ్గింపు పేరుతో ప్రజలను మభ్యపెట్టవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. నిత్యావస రాల ధరలను తగ్గించి ప్రజలకు నిజమైన ఉపశమనం కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలను ఫూల్స్ చేయడం ఆపాలని వ్యాఖ్యానించారు. 2020 మే నెలలో ఉన్న పెట్రోల్, డీజిల్ ధరలతో ప్రస్తుతం ఉన్న ధరలను పోల్చారు. పెట్రోల్ ధర 2020 మే 1న రూ.69.50 ఉంటే... ప్రస్తుతం రూ.96.70గా ఉంది. ఇక నుంచి మళ్లీ రోజూ 80పైసలు, 30పైసలు చొప్పున ఇంధనం ధరలు పెరుగుతూ పోతాయని వ్యాఖ్యానించారు. నిజానికి కేంద్రం ఎక్సైజ్ సుంకం తగ్గించడం వల్ల ఆచరణలో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఈ



పన్ను 2014లో రూ.9.48 ఉండగా, ప్రస్తుతం రూ.19.9 ఉంది. కేంద్ర నిర్ణయంతో ధరలు 2022 మార్చి స్థాయికి చేరాయి. ఇంకా పన్నులు ఎక్కువగానే ఉన్నాయి. 2014 స్థాయికి చేరితేనే ప్రజలకు నిజంగా ఉపశ మనం లభిస్తుంది. ధరల విషయంలో మూడడుగులు ముందుకేసి, రెండడుగులు వెనక్కి వేయడం వల్ల ప్రజల జీవితాలు మెరుగుపడవని పాలకులు గుర్తించాలి. అభివృద్ధి, ప్రజసంక్షేమం కోసం యూపీఏ ప్రభుత్వం కంటే మోదీ ప్రభుత్వం చాలా ఎక్కువ కేటాయింపులు చేసిందని సహజంగానే ఆర్థికమంత్రి నిర్మలా సీతరామన్ వివరించారు. గడచిన ఎనిమిదేళ్లలో కేంద్రం అభివృద్ధి కార్యక్రమాలపై రూ.90.9లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు. యూపీఏ పాలించిన పదేళ్ల కాలంలో అభివృద్ధి కార్యక్రమాలకు రూ.49.2లక్షల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని తెలిపారు. ఇవన్నీ ఆర్‌బీఐ చెబుతున్న గణాంకాలేనని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. తద్వారా ప్రస్తుత ధరలను పరోక్షంగా సమర్థించు కున్నారు.ఎక్సైజ్ సుంకం తగ్గింపు కారణంగా రాష్ట్రాలకు ఇచ్చే కేంద్ర పన్నుల వాటాలో ఎలాంటి మార్పులు ఉండబోవని చెప్పారు. పెట్రోల్, డీజిల్‌పై విధించే రోడ్లు, మౌలిక సదుపాయాల సెస్‌కు పన్నుల కోత వర్తిస్తుందన్నారు. ఇక గతంలోనే ప్రధాని మోడీ వ్యాట్ తగ్గించాలని రాష్ట్రాలకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా రాష్ట్రాలు కూడా పన్నులను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలంటూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సూచించారు. ఈ క్రమంలో కేరళ ప్రభుత్వం పెట్రోల్‌పై లీటరుకు రూ.2.41, డీజిల్‌పై రూ.1.36 మేర వ్యాట్‌ను తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. రాజస్థాన్, మహారాష్ట్ర ప్రభుత్వాలు కూడా వ్యాట్‌ను తగ్గించాయి.

పెట్రోల్‌పై రూ.2.48, డీజిల్‌పై రూ.1.16 మేర వ్యాట్‌ను తగ్గిస్తూ రాజస్థాన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో ఆ రాష్ట్రంలో పెట్రోల్ ధర రూ.10.48, డీజిల్ ధర రూ.7.16 తగ్గింది. అలాగే మహారాష్ట్రలో... పెట్రోల్‌పై రూ.2.08, డీజిల్‌పై రూ.1.44 మేర వ్యాట్‌ను తగ్గిస్తున్నట్టు శివసేన నాయకత్వంలోని సర్కార్ ప్రకటించింది. బీజేపీ అధికారంలో ఉన్న కర్ణాటకలో ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై స్పందిస్తూ... రాష్ట్ర పన్నుల్లో కోత విధించే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉన్నందున వ్యాట్‌ను తగ్గించ బోమని గోవా ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. తమకు కేంద్రం నుంచి రావాల్సిన రూ.97వేల కోట్ల బకాయి లను చెల్లిస్తే పెట్రోల్, డీజిల్‌పై పన్నులను తగ్గిస్తామని తృణమూల్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి తెలిపారు. తమిళనాడు ఆర్థిక మంత్రి త్యాగరాజన్ మాట్లాడుతూ... పెట్రోల్, డీజిల్ ధరలను పెంచేటప్పుడు రాష్ట్రాలను కేంద్రం సంప్రదించకుండా, ఇప్పుడు మాత్రం రాష్ట్రాలు వ్యాట్‌ను తగ్గించాలనడం సరికాద న్నారు. కేంద్రం పెంచిన దాంట్లో 50శాతం మాత్రమే ఇప్పుడు తగ్గించిందని,ఇంకా పన్నులను తగ్గించాలని ఆయారాష్ట్రాలు డిమాండ్ చేశాయి. మొత్తంగా పెంచిన దానికన్నా తగ్గించింది పిసరంత అని అర్థం చేసుకోవాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# 'నిర్లక్ష్యభూతం'

యమలోకంలో అలజడి మొదలయింది. ఎక్కడ చూసినా ఒకటే చర్చ. మనలో చాలామందికి ఉద్యోగాలు తీసివేస్తారు అ ఆందోళన. ఎందుకంటే మరణాలు తగ్గిపోయి, యమలోకంలో ఉన్న శిక్షాకేంద్రాలకు ప లేకుండాపోయింది. అందుకనే సిబ్బంది తగ్గించే యోచనలో యమధర్మరాజు ఉన్నాడు. ఇది మా హక్కులను కాలరాయడమే అ యమభటులు అందరూ ఉద్యమ బాట పట్టారు. అంతకంతకు ఉద్యమం తీవ్రరూపం దాల్చింది. ఉద్యమ నాయకులను యమధర్మరాజు చర్చలకు పిలిపించారు. "మీ ఉద్యోగాలు పదిలంగా ఉండాలంటే మీ చేతి నిండా ప ఉండాలి. అందుకు ఒక్కటే మార్గం. భూలోకంలో మరణాల సంఖ్య పెరగాలి. మానవుడు తమ తెలివితేటలతో అనేక రకాల టీకాలు,మందులు కనుగొ తమ మరణాల సంఖ్య తగ్గించుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో మన లోకాకి పూర్వ వైభవం తీసుకురాగల సామర్థ్యం మీలో ఎవరికైనా ఉంటే మీరు గానీ, మీ తరపున ఎవరైనా ముందుకు రండి, మిమ్మల్ని ప్రతిధిగా నియమిస్తాను" అ ధర్మరాజు అన్నాడు. ముందుగా కలరా వచ్చి నేను ఒకేసారి చాలామంది చంపగలను అ, క్యాన్సర్ వచ్చి నేను నయం కాని జబ్బుతో చంపగలను అ, మధుమేహం వచ్చి జనాలకు తెలియకుండానే మెల్లమెల్లగా హరిస్తాను అ, గుండెపోటు వచ్చి హఠాత్తుగా చుపోయేలా చేస్తాను అన్నవి. ఎబోలా, డెంగు, స్వైన్–ఫ్లూ లు ముందుకు వచ్చి ప్రస్తుత కాలంలో మా మతనంతో ఎంతో మంది పొట్టన పెట్టుకున్నాం, కావున మేమే సమర్థులం, మమ్మల్ని నియమించండి అన్నాయి. అంతలో కరోనా వికటాట్టహాసం చేస్తూ, నేడు ప్రపంచ దేశాలు అన్నీ నా పేరు వింటేనే హడలిపోతున్నాయి. మిమ్మల్ని రకరకాల టీకాలతో, మందులతో నియంత్రించగలరు, కానీ నన్ను ఆపగలిగే శక్తి ఎవ్వరికీ లేదు.ఇప్పటికే నేను లక్షలాది మంది పొట్టన పెట్టుకున్నాను. కాబట్టి నేనే ఈ పదవికి సరైన అభ్యర్థి. నన్నే నియమించండి అన్నది.



యమధర్మరాజుకి కరోనా మాటలు సబబుగానే తోచాయి. కరోనానే ప్రతిధిగా నియమిద్దాము తీర్మాంచే లోపు, నిర్లక్ష్య భూతం వచ్చి నన్ను నియమించండి అన్నది. కలరా మొదలుకు డెంగు, స్వైన్–ఫ్లూ తదితర వ్యాధులు మానవుల మరణాకి కారకులవ్వటాకి నేనే కీలక పాత్రధారి అన్నది నిర్లక్ష్యం. కరోనా విషయంలో కూడా అదే సంగతి. సామాజిక దూరం పాటించకపోవడం, మాస్కులు ధరించకపోవటం, చేతులు పరిశుభ్రపరుచుకోకపోవటం, నాకు రాదులే అనుకోవటం, ఇవన్నీ నేను ఆవహించడం వలనే వచ్చాయి. నేను ఆవహించడం వల్లనే ఈ కరోనా ఇంత వ్యాప్తి చెందగలుగుతుంది అ గంభీరంగా పలికింది నిర్లక్ష్య భూతం. ఇవే కాకుండా, వాహన ప్రమాదాలు మరియు ఇతర ప్రమాదాల వలన సంభవించే మరణాలు కూడా నా ప్రమేయం వల్లనే. నిర్లక్ష్య భూతం పలికిన మాటలు అక్షరాల సత్యం అపించి, నిర్లక్ష్య భూతం ఆవహిస్తే మన చేతి నిండా ప, మీ అందరికి ఉద్యోగ భద్రత ఉంటాయి. కావున మన లోకాకి ఈ నిర్లక్ష్య భూతా్ను ఏకగ్రీవంగా నియమిస్తున్నాను అ అన్నాడు యమధర్మరాజు.

రచన:ద్వారపురెడ్డి.జయరాం నాయుడు
కైకలూరు.9441519570

# స్వతంత్రదేశాల సమాహారం కామన్వెల్త్

## మే 24... కామన్వెల్త్ దినోత్సవం

కామన్వెల్త్ అనేది.. ఆయా దేశాలు ఎలాంటి లాంఛనప్రాయమైన కట్టుబాట్లు లేకుండా.. సుహృద్భావంతో స్నేహపూర్వకంగా చారిత్రక సంబంధాలను కొనసాగిస్తూ కలిసివుండటాకి గల ఒక మార్గం. కామన్వెల్త్... ప్రపంచంలో మూడో వంతు జనాభా గల దేశాల కూటమి. ఎన్నో మతాలు, జాతులు, భాషలు, సంస్కృతుల వారు ఇందులో భాగంగా ఉన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యం దాని వలస రాజ్యాల స్థాపన ప్రక్రియను ప్రారంభించినప్పుడు, మాజీ బ్రిటిష్ కాలనీల నుండి స్వతంత్ర రాష్ట్రాల ఏర్పాటుకు, గతంలో సామ్రాజ్యంలో భాగమైన దేశాల సంస్థ యొక్క అవసరం ఏర్పడింది. కామన్వెల్త్ దినోత్సవ్వాు అంతకు ముందు 'ఎంపైర్ డే' అ పిలిచేవారు. అప్పటి రాయల్ కామన్వెల్త్ సొసైటి అయిన రాయల్ కలోయల్ ఇన్స్టిట్యూట్ కెనడియన్ శాఖ 'ఎంపైర్ డే 'జరపాలన్న సూచన చేసింది. ఈ ప్రతిపాదనను 1898 లో కెనడియన్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ సమావేశంలో ప్రవేశ పెట్టగా ఏకగ్రీవంగా అమోదించారు. అలా 'ఎంపైర్ డే ' ఓ జాతీయ కార్యక్రమమైనది. 1884 లో, లార్డ్ రోజ్‌బెరీ అనే బ్రిటిష్ రాజకీయ నాయకుడు మారుతున్న బ్రిటిష్ సామ్రాజ్యాన్ని "కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్" గా అభివర్ణించాడు. ఇరవయ్యో శతాబ్దం ఆరంభంలో బ్రిటిష్ వలస పాలనలో పలు దేశాలు స్వాతంత్ర్యం పొందటం ప్రారంభమైంది. ఆ క్రమంలో ఆయా దేశాలకు బ్రిటన్‌కు మధ్య.. ఆయా దేశాల మధ్య సంబంధాలు ఎలా ఉండాలనేందుకు ఒక రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థ అవసరమైంది. 1916 మే 24 వ తేదీన యునైటెడ్ కింగ్డమ్ లో తొలిసారిగా 'ఎంపైర్ డే' ను దేశవ్యాప్తంగా జరుపుకున్నారు . 70 వేల స్కూళ్ళు , స్టాక్ ఎక్ఛేంజ్ వంటి సంస్థలు జెండా వందనం చేసి జాతీయ గీతంను ఆలపించారు. 1921 జనవరిలో 'ఎంపైర్ డే ' ఉద్యమాన్ని వీలైనంతగా ముందుకు తీసుకువెళ్ళాలు భావించిన ' మీథ్ రాయల్ కలోయల్ ఇన్స్టిట్యూట్ ను లాంచనంగా అహ్వానించారు. ఇన్స్టిట్యూట్ సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ, మీథ్ బఅందము కలిసి ఉద్యమ కార్యక్రమాలను రూపొందించారు.1927 నుండి 1929 వరకు ఉద్యమ తొలి అధ్యక్షుడుగా మీథ్ కొనసాగాడు. 1901 లో మరణించిన క్వీన్ విక్టోరియా జన్మదినం అయిన మే 24 వ తేదీన ఏటా 'ఎంపైర్ డే' నిర్వహించాలు నిర్ణయించారు . అలా 1931లో 'బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్' ఏర్పడింది.1931 లో, యునైటెడ్ కింగ్డమ్, కెనడా, ఐరిష్ ఫ్రీ స్టేట్, న్యూఫౌండ్లాండ్, యూయన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికాతో... ఐదు ప్రారంభ సభ్యులతో బ్రిటిష్ కామన్వెల్త్ నేషన్స్ వెస్ట్ మిన్స్టర్ శాసనం క్రింద స్థాపించ బడింది. 1931లో 'బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్'



ఏర్పడగా, . 1949లో ఆ పేరు నుండి 'బ్రిటిష్' పదాన్ని తొలగించారు. ఆ కూటమిలో చేరటమనేది ఆయా దేశాల ఇష్టాయిష్టాల మేరకే జరుగుతుంది. అలా 53 దేశాలు ఇందులో సభ్యులుగా చేరాయి. చివరిగా చేరిన మొజాంబిక్, రువాండాలకు బ్రిటిష్ వలస రాజ్యంతో ఎలాంటి సంబంధం లేదు. బ్రిటిష్ వలస పాలన నుంచి విముక్తమైన దేశాల కూటమిగా అది మారింది. ఆధుక కామన్వెల్త్ కూటమి మొదట ఆస్ట్రేలియా, కెనడా, భారత్, న్యూజిలాండ్, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, యూకేలు సభ్య దేశాలుగా స్వతంత్ర దేశాల 'ఫ్రీ అసోసియేషన్' పేరుతో అది ఏర్పడింది. ఆ తరవాత అది 'కామన్వెల్త్ నేషన్స్'గా రూపాంతరం చెందింది. కామన్వెల్త్ కూటమిలో భాగమైన అత్యధిక దేశాలు బ్రిటిష్ సామ్రాజ్య పాలనతో ఏదో విధంగా సంబంధం ఉన్నవే. రవాండా, మొజాంబిక్ లాంటి దేశాలు మాత్రమే వాటికి అతీతం. రవాండా 2009లో, మొజాంబిక్ 1995లో కామన్వెల్త్ దేశాల కూటమిలో భాగమయ్యాయి. అవి గతంలో బ్రిటిష్ పాలనలో లేవు. ప్రపంచ దేశాల్నుంటి విస్తీర్ణంలో పావు భాగాన్ని కామన్వెల్త్ దేశాలే ఆక్రమిస్తున్నాయి. విస్తీర్ణం పరంగా కెనడా కామన్వెల్త్ కూటమిలో తొలిస్థానంలో, ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది. ఆస్ట్రేలియా, భారత్‌లు కూడా విస్తీర్ణం పరంగా చాలా పెద్దవి. సమోవా, టువాలు, ఆంటిగ్వా లాంటి చిన్న దేశాలు కూడా కూటమిలో భాగంగా ఉన్నాయి.

దాదాపు 790 కోట్ల ప్రపంచ జానాభాలో 260 కోట్ల మంది.. అంటే మూడో వంతు ప్రజలు కామన్వెల్త్ కూటమిలో భాగమైన 53 దేశాల్లోనే జీవిస్తున్నారు. ఈ దేశాల్లో ఎక్కువమంది 30 ఏళ్ల లోపువారే. ఈ కూటమిలో జనాభా పరంగా భారతే అతిపెద్ద దేశం. మొత్తం కామన్వెల్త్ కూటమి దేశాల జనాభాలో సగం భారత్‌లోనే ఉంది. కూటమిలో 31 దేశాల జనాభా 16 లక్షల కంటే తక్కువే. 2012 దాకా కామన్వెల్త్ కూటమికి ఎలాంటి రాజ్యాంగం లేదు. ఆ తరవాతే ప్రజాస్వామ్యం, లింగ సమానత్వం, శాంతి, భద్రత లాంటి 16 విలువలకు సభ్య దేశాలు కట్టుబడి ఉండాలు తీర్మాంచుకున్నాయి. కామన్వెల్త్ సెక్రటేరియట్ లండన్‌లో ఉంది. విద్యా రంగం నుంచి పట్టణ ప్రణాళిక వరకూ అనేక రంగాల్లో కామన్వెల్త్ సంస్థలు కఅషి చేస్తున్నాయి. క్కొ సందర్భాల్లో ఆయా దేశాల్లో ఎ్నకలు సక్రమంగా జరిగేలా చూసేందుకు పరిశీలకులు కూడా హాజరవుతుంటారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో ఇతర దేశాల మీద ఆ కూటమి చూపే ప్రభావం ఏదీ లేదనే చర్చ ఉంది. సభ్య దేశాల మధ్య వాణిజ్య సంబంధాల కోసం కామన్వెల్త్ చేస్తున్నదేమీ లేదు. ఇందుకోసం అ్ను దేశాలూ ఏదో ఒక ప్రాంతీయ కూటమి లోనో అంతర్జాతీయ కూటమి లోనో భాగస్వాములుగా ఉన్నాయి. కామన్వెల్త్ అనేది రెండేళ్ల కోసారి కామన్వెల్త్ దేశాల రాజకీయ అధినేతల సమావేశం, నాలుగేళ్లకోసారి క్కొ పతకాల కోసం క్రీడలను నిర్వహించే అలంకార ప్రాయమైన సంస్థగా మిగిలిపోతున్నదనే విమర్శలు కూడా లేక పోలేదు



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494


# ఈదురుగాలుల వర్షానికి తడిసి ముద్దయిన ఢిల్లీ

## బలమైన గాలులతో పలుప్రాంతాల్లో నేకూలిన చెట్లు

## ప్రతికూల వాతావరణంతో విమనారాకపోకలకు అంతరాయం

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐఎండి హెచ్చరిక

న్యూఢిల్లీ,మే23(ఆర్ఎన్ఎ): భారీ వర్షంతో దేశ రాజధాని ఢిల్లీ సోమవారం ఉదయం తడిసిముద్దయింది. బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. అనేక చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కొన్ని ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్ పరిసర ప్రాంతాల్లో సోమవారం తెల్లవారుజాము నుంచి ఉరుములు, మెరుపులతో కూడిన గాలివాన కురుస్తోంది. సోమవారం ఢిల్లీ–ఎన్‌సీఆర్ పరిసర ప్రాంతాలలో గంటకు 50 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతోపాటు ఉరుములతో కూడిన తుపాన్ కొనసాగే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ ఐఎండీ తెలిపింది. భారీవర్షం వల్ల ఢిల్లీలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లింది. సోమవారం భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు ఇంటి లోపలే ఉండాలని,బయటకు వెళ్లవద్దని ఐఎండీ సూచించింది. కిటికీలు, తలుపులు మూసివేయాలని,వీలైతే ప్రయాణాలను నివారించాలని ఐఎండీ కోరింది. ప్రజలు చెట్ల కింద తలదాచుకోవద్దని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ఐఎండీ సూచించింది. కాంక్రీట్ అంతస్తులపై పడుకోవద్దని, కాంక్రీట్ గోడలకు



ఆనుకొని ఉండవద్దని, ఎలక్ట్రిక్రల్,ఎలక్ట్రానిక్ ఉపకరణాలను అన్‌ప్లగ్ చేయాలని ఐఎండీ తెలిపింది. గాలివాన వల్ల కచ్చాఇళ్లు, గోడలు, గుడిసెలు పడిపోతాయని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు. భారీవర్షాల వల్ల ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో పలు విమానాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. గంటకు 50–80 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీయడంతో పలుచోట్ల చెట్లు నేలకూలాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో రాకపోక లకు అంతరాయం ఏర్పడింది. ప్రతికూల వాతావరణంతో విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. గత కొన్ని రోజులుగా అత్యధిక ఉష్ణోగ్రతలతో భగ్గుమంటున్న ఢిల్లీలోని వాతావరణం కురిసిన వర్షంతో చల్లబడింది. సోమవారం ఉదయం 5.40 నుండి 7 గంటల మధ్య నగరంలో ఉష్ణోగ్రత 11 డిగ్రీల సెల్సియస్‌గా నమో దైందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ÷ూతావరణ పరిస్థితులు సరిగా లేకపోవడంతో దిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన రాకపోకలు నిలిచి పోయినట్లు ఎయిర్‌పోర్టు ట్విటర్ వేదికగా వెల్లడించింది. ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించి తదుపరి సమాచారం తెలుసు కోవాలని సూచించింది. రానున్న మరికొన్ని గంటల్లోనూ దుమ్ము తుపాను, ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

# దేశంలో మళ్లీ కలకలం రేపుతున్న కొత్త వేరియంట్

## తమిళనాడు, తెలంగాణలో నమోదైన కేసులు

## సామాజిక వ్యాప్తి ఎక్కువన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ

న్యూఢిల్లీ,మే23(ఆర్ఎన్ఎ): భారత్‌లో ఒమిక్రాన్ సబ్‌వేరియెంట్ కేసుల కలకలం మొదలైంది. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత వేగంగా కరోనా వైరస్ వ్యాప్తిని చెందిస్తున్న వేరియెంట్‌లుగా బీఏ.4, బీఏ.5లను పరిశోధకులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఈ రెండు ఉపవేరియెంట్‌ల కేసులు ఇప్పుడు మన దేశంలోనూ వెలుగు చూడడం ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటికే కరోనా తగ్గుముఖం పట్టి ప్రజలంతా ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో కొత్వేరియంట్ కలకలం రేపుతోంది. భారత్‌లో బీఏ.4, బీఏ.5 సబ్‌వేరియెంట్ కేసులు బయటపడినట్లు ఇన్సాకాగ్ (ఎఔ÷ూంఅక్షఉ) ప్రకటించింది.

బీఏ.4 కేసులు తెలంగాణ, తమిళనాడు లో వెలుగు చూడగా.. బీఏ.5 కేసు తెలంగాణలోనే బయటపడిందని తెలిపింది. ఒమిక్రాన్ వేరియెంట్‌లో ఉపవేరియెంట్లు బీఏ.4, బీఏ.5లు.. కరోనాలో ఇప్పటిదాకా అత్యంత వేగవంగా వైరస్‌ను వ్యాప్తి చెందించేవిగా పేరొందాయి. దక్షిణాఫ్రికా నుంచి దీని విజృంభణ మొదలైందని తెలిసిందే.

అయితే ఒమిక్రాన్ ప్రధాన వేరియంట్ కంటే ఇవి ప్రమాదకారి కాదని, కాకపోతే వీటి ద్వారా సామాజిక వ్యాప్తి మాత్రం అధికంగా ఉంటుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇదివరకే స్పష్టం చేసింది. ఇన్సాకాగ్ విడుదల చేసిన ఓ ప్రకటనలో..

తమిళనాడులో 19 ఏళ్ల యువతిలో బీఏ.4 ఉపవేరియెంట్ బయటపడిందని, అలాగే తెలంగాణలో సౌతాఫ్రికా నుంచి వచ్చిన వ్యక్తి శాంపిల్‌లోనూ ఈ ఉపవేరియెంట్ వెలుగు చూసింది. మరోవైపు తెలంగాణలోనే 80 ఏళ్ల వ్యక్తికి బీఏ.5 ఉపవేరియెంట్ కనుగొన్నట్లు ఇన్సాకాగ్ తెలిపింది. ఈ వృద్ధుడికి ఎలాంటి ట్రావెల్ హిస్టరీ లేదని, పైగా వ్యాక్సినేషన్ ఫుల్‌గా పూర్తికాగా,కేవలం స్వల్పకాలిక లక్షణాలే బయటపడినట్లు తెలిపింది. ముందస్తు జాగ్రత్తగా అప్రమత్తమైన అధికారులు.. కాంటాక్ట్ ట్రేసింగ్ మొదలుపెట్టారు. భారత్‌లో ఇప్పటికే టీకా కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టడం వల్ల ఈ రెండు సబ్ వేరియంట్ల ప్రభావం స్వల్పంగానే ఉండవచ్చని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ రెండు సబ్ వేరియంట్ల వల్ల కొద్దిరోజుల్లో కేసులు పెరగవచ్చు, కానీ, ఉధృతి తక్కువగానే ఉంటుందంటున్నారు. బాధితులకు తీవ్రస్థాయి అనారోగ్య ముప్పు, ఆసుపత్రుల్లో చేరాల్సిన పరిస్థితులు ఉండవని అభిప్రాయ పడుతున్నారు. అయినప్పటికీ.. మరిన్ని వేరియెంట్లు.. అందులో ప్రమాదకరమైనవి ఉండే అవకాశాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇన్సాకాగ్ కరోనా వేరియెంట్‌ల కదలికలపై, కేసుల పెరుగుదలపై నిరంతర పర్యవేక్షణ నిర్వహించే కేంద్ర ఆధీన విభాగం.

## రాజ్యసభకు గాయత్రి రవి ఎన్నిక ఏకగ్రీవం

### ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ గడువు

హైదరాబాద్,మే23: రాజ్యసభ సభ్యుడిగా తెరాస అభ్యర్థి గాయత్రి రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. ఉపఎన్నిక బరిలో వద్దిరాజు రవిచంద్ర మాత్రమే మిగలడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి నుంచి గాయత్రి రవి ఎన్నికపత్రం స్వీకరించారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న బండా ప్రకాశ్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో.. ఖాళీ అయిన స్థానానికి జరిగిన ఉపఎన్నికకు రవిచంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



గాయత్రి రవి 2024 ఏప్రిల్ వరకు రెండేళ్లు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగనున్నారు. మిగతా రెండు రాజ్యసభ స్థానాలకు మంగళవారం నోటిఫికేషన్ విడుదల కానుంది. డీఎస్, లక్ష్మీకాంతరావు స్థానంలో రాజ్యసభ స్థానాల ఉప ఎన్నికకు ఈనెల 24 నుంచి 31 వరకు నామినేషన్ల దాఖలు పక్రియ కొనసాగనుంది. తెరాస అభ్యర్థులుగా పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు ఈ నెల 25న నామినేషన్ వేయనున్నారు. కేసీఆర్‌కు సన్నిహితులైన పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు పేర్లను గతంలోనూ రాజ్యసభ, ఎమ్మెల్సీలకు పరిశీలించినప్పటికీ.. వివిధ సమీకరణల వల్ల అవకాశం ఇవ్వలేదు. ఒకేసారి ముగ్గురు అభ్యర్థుల పేర్లను ప్రకటించిన సీఎం కేసీఆర్... అభ్యర్థుల ఖరారుపై కొన్ని రోజులుగా ముమ్మర కసరత్తు చేశారు. మూడుస్థానాల కోసం సుమారు పది మందికి పైగా ఆశించినా... చివరకు వీరివైపే మొగ్గుచూపారు.

## లంచం అడిగిన డాక్టర్‌పై సస్పెన్షన్ వేటు

### కొండాపూర్ ఆస్పత్రి సందర్శనలో మంత్రి హరీష్ రావు చర్య

హైదరాబాద్,మే23: లంచం ఆరోపణలు వచ్చిన ఓ డాక్టర్‌పై ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు సస్పెన్షన్ వేటు వేశారు. హైదరాబాద్ కొండాపూర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఈ క్రమంలోనే లంచం డిమాండ్ చేసిన ఓ డాక్టర్ నిర్వాకం బయటపడింది. డ్రైవింగ్ లైసెన్స్ ఫిట్



నెస్ సర్టిఫికెట్ కోసం మూర్తి అనే డాక్టర్ డబ్బులు అడిగారని బాధితులు మంత్రి హరీష్ రావుకు ఫిర్యాదు చేశారు. దీంతో వివరాలు అడిగి తెలుసుకున్న హరీష్ రావు డాక్టర్ మూర్తిపై సస్పెన్షన్ వేటు వేశారు మంత్రి. ఇలాంటివి సంఘటనలు మరోసారి పునరావృతమైతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

వైద్యులకు, వైద్య సిబ్బందికి మంత్రి హరీష్ రావు పలు సూచనలు చేశారు. గైనకాలజీ వార్డులో ప్రతి రోజూ స్కానింగ్ నిర్వహించాలన్నారు. ఆస్పత్రికి అదనంగా రెండు అల్ట్రాసౌండ్ మెషన్లను పంపుతామని మంత్రి హామీ ఇచ్చారు. గైనకాలజీ వార్డులో సదుపాయాలను పరిశీలించారు. 60శాతానికిగా నార్మల్ డెలివరీలు కావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆస్పత్రిలో అందుతున్న సేవల గురించి రోగులను, వారి సహాయకులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

## వచ్చే ఎన్నికల్లో నల్లగొండనుంచే పోటీ

### ఇక్కడి ప్రజలతో అనుబంధం మరువలేనిది

### బర్త్‌డే వేడుకల్లో ఎంపీ కోమటిరెడ్డి



నల్లగొండ,మే23: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ నుంచే పోటీ చేస్తానని తన పుట్టినరోజు వేడులక సందర్భంగా ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండ తన గుండెకాయ అని.. ఇక్కడి ప్రజలు తనకి 20 ఏళ్లు రాజకీయ జీవితం ప్రసాదించారని భావోద్వేగానికి లోనయ్యారు. నల్గొండతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. భువనగిరి ప్రజలు నన్ను గెలిపించి పార్లమెంట్‌కు పంపారు. ఏ జన్మ బంధమో నల్గొండ, భువనగిరి ప్రజలు వెన్నంటే ఉన్నారు. పిల్లల ప్రాణ త్యాగాలు చూడలేక మంత్రి పదవి వదులుకున్నానని అన్నారు. తెలంగాణ కోసం సోనియాగాంధీతోనూ కొట్లాడాను అన్నారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు నల్గొండలో ఘనంగా నిర్వహించారు. కోమటిరెడ్డి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపేందుకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా నల్గొండతో తనకున్న అనుబంధాన్ని కోమటిరెడ్డి గుర్తు చేసుకున్నారు. నల్గొండలో ఎంపీ కోమటిరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కోమటిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా ర్యాలీ నిర్వహించారు. వేడుకలకు పలు నియోజకవర్గాల నుంచి పార్టీ నాయకులు తరలివచ్చారు. ఎంపీ క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు, అభిమానులు కోమటిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## దేశంలో కొత్తగా 2022 కరోనా కేసులు

న్యూఢిల్లీ,మే23:: దేశంలో కొత్తగా 2022 మందికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో మొత్తం బాధితులు 4,31,38,393కి చేరారు. ఇందులో 4,25,99,102 మంది బాధితులు వైరస్ నుంచి కోలుకున్నారు. ఇప్పటివరకు 5,24,459 మంది కరోనాకు బలవగా, 14,832 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. కాగా, గత 24 గంటల్లో 2,099 మంది వైరస్ నుంచి కోలుకుని డిశ్చార్జీ అయ్యారు. మరో 46 మంది మృతిచెందారని కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. రోజువారీ పాజిటివిటీ రేటు 0.69 శాతానికి పెరిగిందని

తెలిపింది. అయితే మొత్తం కేసుల్లో 0.03 శాతం కేసులు మాత్రమే యాక్టివ్‌గా ఉన్నాయని, రికవరీ రేటు 98.75 శాతం, మరణాల రేటు 1.22 శాతంగా ఉన్నదని తెలిపింది. ఇప్పటివరకు 1,92,38,45,615 వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశామని, ఇందులో ఆదివారం ఒకేరోజు 8,81,668 మందికి వ్యాక్సినేషన్ చేశామని ప్రకటించింది. కాగా, దేశంలో మొదటిసారిగా ఒమిక్రాన్ సబ్‌వేరియంట్లయిన బీఏ.4, బీఏ.5 ఉనికిని గుర్తించామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. తమిళనాడు, తెలంగాణలో ఈ తరహా కేసులు రెండు నమోదయ్యాయని వెల్లడించింది. తమిళనాడుకు చెందిన 19 ఏండ్ల యువతిలో బీఏ.4 వేరియంట్ బయటపడిందని అధికారులు పేర్కొన్నారు. ఆమె పూర్తిస్థాయిలో వ్యాక్సినేషన్ చేయించుకున్నదని, ఎలాంటి ట్రావెల్ హిస్టరీ లేదని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా దేశంలో కొవిడ్–19 నాలుగో వేవ్ వచ్చే అవకాశం లేదని మహారాష్ట్ర ఆరోగ్య మంత్రి రాజేష్ తోపే సోమవారం చెప్పారు. కొత్త వేరియంట్ బయటపడ్డ క్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రలో ప్రతిరోజూ దాదాపు 200 నుంచి 250 కరోనా కేసులు నమోదవుతున్నాయని, ఈ సంఖ్య పెద్దగా పెరగడం లేదని తోపే నాగపూర్ నగరంలో విలేకరులతో పేర్కొన్నారు.కొవిడ్–19 రికవరీ రేటు చాలా బాగుంది, మహారాష్ట్రలో కొవిడ్ టీకా మంచి ఫలితాలను చూపిస్తోంది. అందువల్ల ప్రస్తుత పరిస్థితిలో కరోనా నాల్గవ వేవ్ వచ్చే అవకాశం లేదని నేను భావిస్తున్నానని మంత్రి చెప్పారు.ఆదివారం మహారాష్ట్రలో 326 కోవిడ్–19 కేసులు నమోదయ్యాయని మంత్రి చెప్పారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ లెక్కల ప్రకారం ఆదివారం 251 మంది రోగులు డిశ్చార్జ్ అయ్యారు. రాష్ట్రంలో 1,903 క్రియాశీల అక్షుఎఆ–19 కేసులు ఉన్నాయి.ప్రతి ఒక్కరికీ అక్షుఎఆ–19 వ్యాక్సిన్ బూస్టర్ డోస్ తీసుకోవడంపై ఎలాంటి బలవంతం చేయడం లేదు'అని మంత్రి చెప్పారు. అయితే ఆరోగ్యశాఖ ఫ్రంట్‌లైన్ కార్మికులు, సేవా ఉద్యోగులు, సీనియర్ సిటిజన్‌లకు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం బూస్టర్ షాట్‌లు ఇస్తున్నట్లు తోపే చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అలాంటి మార్గదర్శకాలు లేనందున తాము ప్రతి ఒక్కరికీ బూస్టర్ మోతాదును తప్పనిసరి చేయలేదని ఆయన చెప్పారు.

## బేగంబజార్ పరువు హత్య కేసులో మరొకరి అరెస్ట్

### మహేశ్ గోటియాను అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్,మే23: నగరంలోని బేగంబజార్ పరువు హత్య కేసులో మరొకరిని పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న ఎ5 మహేష్ గోటియ యాదవ్(21)ను వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పుణెలో మహేష్ అహియార్ గోటియ యాదవ్‌ను అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఇప్పటికే నలుగురు నిందితులు విజయ్ యాదవ్, సంజయ్ యాదవ్, రోహిత్ యాదవ్, ఓ మైనర్ బాలుడు రిమాండ్ అయిన విషయం తెలిసిందే. ఈరోజు ం5 మహేష్ అహీయార్ యాదవ్(21)ను షాహీనాథ్ గంజ్ పోలీసులు రిమాండ్‌కు తరలించనున్నారు. అలాగే బేగంబజార్ కోల్సివాడకు చెందిన అభినవ్ యాదవ్ (26) ఇంకా పరారీలో ఉన్నాడు. అతని కోసం వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్, షాహినాద్ గంజి పోలీసులు గాలిస్తున్నారు. ఇదిలావుంటే పరువు హత్యకు గురైన నీరజ్ పర్వాన్ కేసు రిమాండ్ రిపోర్ట్‌లో కీలక అంశాలు అంశాలు వెలుగు చూశాయి. సంజన తల్లి నీరజ్–సంజనలను ముందుగానే హెచ్చరించినా.. వాళ్లు వినకపోవడం, తదనంతర పరిణామాలు సంజన బంధువుల్లో నీరజ్ పట్ల మరింత విద్వేషాన్ని రగిల్చిందని తెలుస్తోంది. కులాంతర వివాహం కావడంతో పరువు పోయి ఆ అవమానభారంతోనే నీరజ్‌ను హత్య చేసినట్లు పోలీసుల విచారణలో నిందితులు ఈ విషయాన్ని ఒప్పుకున్నారు. పెళ్లి, ఆ తర్వాత బాబు పుట్టినతర్వాత యాదవ అహీర్ సమాజ్‌కు చెందిన వ్యక్తులతో నీరజ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినట్లు నిందితులు తెలిపారు. ఈ ఘటన తర్వాత యాదవ్ సమాజ్‌లోని కార్యక్రమాలకు సైతం సంజన కుటుంబీకులను పిలవకపోవడంతో ఆ కుటుంబం రగిలిపోయిందని అంటున్నారు. పైగా తమ కూతురు ఇంట్లో నుంచి వెళ్లిపోవడంతో.. ఎక్కడికి వెళ్లినా సంజన కుటుంబ సభ్యులు అవమానపడ్డట్లుగా చెబుతున్నారు. వాస్తవానికి గతేడాది ఏప్రిల్‌లో సంజనకు, మరో అబ్బాయితో నిశ్చితార్థం ఏర్పాటు చేశారు ఆమె కుటుంబ సభ్యులు. అయితే అంతకు ముందే ఇంట్లోంచి వెళ్లిపోయిన సంజన, నీరజ్‌ను షంషీర్‌గంజ్‌లోని సాయిబాబా ఆలయంలో ప్రేమపెళ్లి చేసుకుంది. ఈ క్రమంలో.. బాబు పుట్టాక తన తల్లితో సంజన మాట్లాడింది. ఆ సమయంలో.. ఎట్టిపరిస్థితుల్లో బేగం బజార్‌కు రావొద్దని సంజన తల్లి ఆ జంటను హెచ్చరించినట్లు రిపోర్ట్‌లో ఉంది. అయితే ఆమె హెచ్చరికలను లెక్క చేయని ఆ జంట.. బేగం బజార్‌లోనే ఉంది. దీంతో ఎలాగైనా నీరజ్‌ను హత్య చేయాలని ఎ÷–లాన్ చేసుకున్నారు నిందితులు. గురువారం జుమేరాత్ బజార్‌లో కత్తులు, రాడ్లు కొన్నారు. ఘటనకు ముందు పీకలదాకా మద్యం సేవించారు. శుక్రవారం రాత్రి నీరజ్ కోసం ఓ బాలుడితో రెక్కీ చేశారు. ఆ సమయంలో తాతతో కలిసి బైక్‌పై వెళ్తున్న నీరజ్ కంట్లో కారం చల్లి.. కత్తులతో దాడి చేసి హతమార్చారు.

## వేములవాడకు పెరిగిన భక్తుల రద్దీ

వేములవాడ,మే23: వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం సోమవారం భక్తులతో కిక్కిరిసింది. వేకువజాము నుంచే భక్తులు స్నానాలు ఆచరించి, స్వామివారికి ప్రీతికరమైన కోడెమొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. ఆ తర్వాత క్యూలైన్లలో బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. పలువురు భక్తులు కల్యాణాలు, చండీహోమం, సత్యనారాయణవ్రతాల్లో పాల్గొన్నారు. వివిధ ఆర్జితసేవల ద్వారా ఆర్జిత సేవల ద్వారా ఆలయానికి సుమారు రూ.22 లక్షల ఆదాయం సమకూరిందని, స్వామివారిని 40వేల మందికిపైగా భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో రమాదేవి ఆధ్వర్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పట్టణంలో భక్తుల తాకిడి అధికంగా ఉండడంతో వేములవాడ పట్టణ సీఐ వెంకటేశ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. రాజరాజేశ్వర స్వామి వారిని ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు దర్శించుకున్నారు. ఆలయంలో వారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు ఆశీర్వచనం చేయగా, ఈవో రమాదేవి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట రాజన్న సిరిసిల్ల జిల్లా టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, వేములవాడ టీఆర్ఎస్ నాయకులు రామతీర్థపు రాజు, శ్రీకాంత్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్‌తోనూ రాజకీయాలా

నిజామాబాద్,మే23: ప్రొఫెసర్జయవంకర్ సార్‌ను కూడా రాజకీయాల్లోకి లాగిన ఘనుడు పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి అని ఆర్మూర్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడుకొనేందుకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతూ జోకర్‌లా మారాడన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ గురించి టీపీసీసీ అధ్యక్షుడు మొసలి కన్నీరు కారుస్తున్నాడని మండిపడ్డారు. ఇప్పటికైనా చిల్లర మాటలు మానుకోవాలని ఆయన రేవంత్‌కు హితవు పలికారు. టీఆర్ఎస్ అంటేనే తెలంగాణ.. తెలంగాణ అంటేనే ప్రొఫెసర్ జయశంకర్.. ఉద్యమానికి కేసీఆర్, ప్రొఫెసర్ జయశంకర్ ఇద్దరు బండికి జోడెండ్ల లాంటి వారుని ఎమ్మెల్యే అన్నారు. ఆయన గురించి రేవంత్ మాట్లాడడం ఎంత దారుణం కాకపోతే మరోటి కాదన్నారు. అభివృద్ధి విషయంలో టిఆర్ఎస్‌కు రేవంత్ సలహాలు అక్కర్లేదన్నారు. తెలంగాణ రైతాంగం గురించి మాట్లాడే హకు కాంగ్రెస్‌కు లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీల ప్రత్యామ్నాయం కోసమే అనేక రాష్ట్రాలుకేసీఆర్‌ను కోరుకుంటున్నాయన్నారు. ఢిల్లీలో కెసిఆర్



పర్యటనతో బిజెపిలో వణుకు మొదలయ్యిందన్నారు. రేవంత్ రౌడీ బ్లాక్ మెయిలర్‌గా వ్యవహరిస్తున్నాడని ఎమ్మెల్యే విమర్శించారు. రచ్చబండ పేరుతో ప్రొఫెసర్ జయశంకర్‌సార్ స్వగ్రామం అక్కంపేటకు వచ్చి నోటికొచ్చినట్టు మాట్లాడటంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు డిక్లరేషన్‌ను ఆరేండ్ల క్రితమే సీఎం కేసీఆర్ చేశారన్నారు. కాంగ్రెస్ పాలనలో దండగ అన్న వ్యవసాయాన్ని పండుగ చేసి చూపించిన మహనీయుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ఆపద్బంధు పథకం పేరుతో కాంగ్రెస్ పాలనలో రైతులను ఇబ్బందులు పెట్టారన్నారు. ఇటాంటి చీప్ పాలిటిక్స్ తో రాజకీయ లబ్దిని పొందలేరని అన్నారు.

## ఇక్కడి రైతులను పట్టించుకోని

# కేసీఆర్ మర్మమేమిటో

మొదటిపేజీ తరువాయి..

రైతులకు సాయం చేయడం పట్ల మర్మమేమిటోనని అనుమానం వ్యక్తం చేశారు. అయినవారికి ఆకుల్లో కానివారికి కంచాల్లో అంటే ఇదేనేమోనంటూరేవంత్ రెడ్డి చురకలంటించారు. తెలంగాణలో రోజుకు ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఫాంహౌస్ గడప దాటి ఒక్క కుటుంబాన్ని కూడా పరామర్శించని



కేసీఆర్... పంజాబ్ రైతులకు పరిహారం ఇచ్చారని ట్విటర్ వేదికగా రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఈ మర్మమేమిటో మన రైతన్నలకు అర్థం కాదనుకుంటున్నారా... అని సీఎంను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఇదిలావుంటే రెడ్డి అనేది కులం కాదు రెడ్డి అనేది టైటిల్ అని అన్నారు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. సమాజంలోని ఎస్సీలను,ఎస్టీలను, బీసీలను ,మహిళలను పేదలను ఆదుకుని అక్కున చేర్చుకుని బుక్కెడు బువ్వ పెట్టే కులం రెడ్డి కులమని..అందుకే రెడ్డి టైటిల్ ఇచ్చారన్నారు. ఆదుకునే గుణం, సేవా చేసే తత్వం ఉన్నది రెడ్డి కులానికి ఉందని..అందుకే సమాజంలో రెడ్డి కులం ఈ రోజుకి గౌరవింపబడుతుందన్నారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నీలం సంజీవరెడ్డి, మర్రి చెన్నారెడ్డి, కాసు బ్రహ్మానంద రెడ్డి, జైపాల్ రెడ్డి లాంటి వాళ్లు కష్టపడి, కృషిచేసి రెడ్డి సమాజం గౌరవాన్ని పెంచారన్నారు. అంతేగాకుండా వైఎస్ రాజశేఖర్ రెడ్డిని అందరూ తప్పకుండా గుర్తు చేసుకోవాలన్నారు. ఉమ్మడి ఏపీలో 2004, 2009 ఎన్నికల్లో 33 ఎంపీ సీట్లను గెలిచి ఇచ్చింది కాబట్టే కేంద్రంలో 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. రాజశేఖర్ రెడ్డి ఎలా లోకాన్ని విడిచిపోయారో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలానే వెళ్లిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 16 మంది ముఖ్యమంత్రులుగా ఉంటే 10 మందికి పైగా రెడ్డీలే ముఖ్యమంత్రులుగా ఉన్నారన్నారు. దీనికి కారణం గ్రామాల్లో భూమిని నమ్ముకున్న రెడ్లు వ్యవసాయాన్ని వదిలేయడమే కారణమన్నారు. వ్యవసాయం చేసే ప్రతి పేదవాడికి బువ్వ పెట్టారు కాబట్టే భూమిని నమ్ముకున్న రెడ్ల చేతుల్లో రాజ్యం ఉందన్నారు. ప్రతీ రెడ్డికి 5 ఎకరాలో, 10 ఎకరాలో ఉన్నప్పుడే ఈ రాష్ట్రం, దేశం తమ చేతుల్లో ఉంటుందని..రాజ్యం, రాజకీయం రెడ్ల చేతుల్లో ఉంటుంద న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రెడ్లు వ్యవసాయం వదిలేయడం వల్లే రెడ్లకు ప్రధాన్యత తగ్గిపోతుందన్నారు. వ్యసాయాన్ని వదిలేయడం ప్రమాదకరమన్నారు. వ్యవసాయాన్ని నమ్ముకుని పేదలకు సాయం చేసి రెడ్ల గౌరవాన్ని పెంచుకోవాలన్నారు. రెడ్లను నమ్ముకున్న వాళ్లు ఎవరూ మోసపోలే..నష్టపోలేదన్నారు. పార్టీలు గెలవాలంటే రెడ్ల చేతుల్లో పార్టీలు ఉండాలన్నారు. రెడ్లకు అవకాశమివ్వాలన్నారు. కాకతీయ సామ్రాజ్యం లో ప్రతాప రుద్రుడు వచ్చాక రెడ్డి సామంత రాజులను పక్కన పెట్టే పద్మనాయకులను దగ్గరికి తీశాడని రేవంత్ అన్నారు. పద్మ నాయకులు అంటే వెలమలని, రెడ్లను పక్కన పెట్టి వెలమలను దగ్గరికి తీయడంతో కాకతీయ సామ్రాజ్యం కూలిపోయిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు రెడ్లకు, వెలమలకు పొసగదన్నారు.

## ముందు తెలంగాణ రైతులను ఆదుకోండి

### ఇక్కడి రైతులకు న్యాయం చేయండి

### కెసిఆర్ తీరుపై మండిపడ్డ షబ్బీర్ అలీ

కామారెడ్డి,మే23: ధాన్యం కొనుగోళ్లు లేక, తడిసిన పంటలను అమ్ముకోలేక తెలంగాణ రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే కెసిఆర్ రాజధానిలో రాకీయాలు చేయడం దారుణమని కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ అన్నారు. ఇక్కడి రైతుల గురించి పటటింపు లేని కెసిఆర్‌కు ఉత్తరాది రైతలపై మొసలి ప్రేమ ఒలకబోస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన సొమ్మును పంజాబ్‌లో పంచుడం రాజకీయం కాక మరేంటని అన్నారు. ఇక్కడి రైతులు గిట్టుబాటు దరలు రాక, పంటలను అమ్ముకోలేకుండా ఉన్నారని అన్నారు. ఇక్కడ ఉద్యోగులకు టైమ్‌కు జీతాలు ,పేదలకు పెన్షన్లు ఇవ్వవు. జీతాలు, పెన్షన్లు ఎప్పుడు వస్తాయో తెలియని దుస్థితి రాష్ట్రంలో ఉందని సీఎం కేసీఆర్‌పై షబ్బీర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలపై రూ.లక్షలకోట్ల అప్పుల భారాన్ని మోపుతున్న కేసీఆర్‌కు జనం కష్టాలు అక్కర్లేదన్నారు. తెలంగాణ రైతులకు రుణమాఫీ చేయకుండా.. యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా.. ఆరోగ్యశ్రీకి పైసలు ఇవ్వకుండా.. కేసీఆర్ పంజాబ్‌కు వెళ్లి డబ్బులు పంచుతున్నారని ఎద్దేవా చేశారు. 'రైతులు వరి వేసుకుంటే.. ఉరే అన్నవు. ఇప్పుడు రైతులు వడ్లను తక్కువ ధరకు అమ్ముకున్నరు.



వడగళ్ల వానలతో నష్టపోయారు. వారిని ఆదుకోకుండా, పంజాబ్ రైతులకు సాయం చేయడమేంటని ప్రశ్నించారు. ఇది రాకీయం తప్ప మరోటి కాదన్నారు. కొండగట్టు రోడ్డు ప్రమాద బాధితులనూ పరామర్శించలేదు.. ఆత్మహత్యలకు పాల్పడిన ఇంటర్ విద్యార్థుల కుటుంబాలకు భరోసా ఇవ్వలేదు.. నీవు తెచ్చిన 317 జీవోతో చనిపోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులను పట్టించుకోలేదు.. కానీ.. పంజాబ్ రైతులు గుర్తుకు వచ్చారా..అంటూ నిలదీసారు. రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు పడుతుంటే ఢిల్లీకి.. నీ కొడుకు విదేశాలకు వెళ్లాడు...ఇదే పాలన అంటే అన్నారు. కెసిఆర్ రాజకీయాలను ప్రజలు గుర్తించాని, ఆయనను దేశంలో ఎవరు కూడా నమ్మరని అన్నారు.

## బాలుడి ప్రాణం తీసిన సవతి తల్లి

### రెండో ప్రయత్నంలో అసువులు బాసిన బాలుడు

హైదరాబాద్,మే23: తనకు అడ్డుగా ఉన్నాడనే కోపంతో కుమారుడిని సవతి తల్లి రెండు వారాల క్రితం భవనం నుంచి తోసేసింది. గాయాలతో ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఇంటికొచ్చిన కుమారుడిని గొంతు నులిమి చంపేసింది. కాచిగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోల్నాకలో ఉంటున్న భాస్కర్ ప్రైవేట్ ఉద్యోగి. అతడి కుమారుడు ఉజ్వల్ (7) రెండు వారాల క్రితం భవనంపై నుంచి కింద పడడంతో గాయాలయ్యాయి. ఆస్పత్రిలో చికిత్స అనంతరం కాస్త కోలుకోవడంతో రెండు రోజుల క్రితం ఇంటికి తీసుకొచ్చారు. సవతి తల్లి సరిత శనివారం భర్తకు ఫోన్ చేసి ఉజ్వల్ నిర్జీవంగా పడి ఉన్నాడని చెప్పింది. ఇంటికి చేరుకున్న భాస్కర్ కుమారుడిని పరిశీలించగా, గొంతుపై కమిలిన చారలు కనిపించాయి. అనుమానం వచ్చి కాచిగూడ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు బాలుడిని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు. బాలుడిని గొంతు నులిమి హతమార్చినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. పోలీసులు సవతితల్లి సరితను ప్రశ్నించగా, ఉజ్వల్‌ను పథకం ప్రకారం హత్య చేసినట్లు ఒప్పుకుంది. రెండు వారాల క్రితం కూడా తానే భవనంపై నుంచి తోసేసినట్లు చెప్పింది. అయినా, బతకడంతో గొంతు నులిమి చంపినట్లు పేర్కొంది. మున్ముందు ఆమెకు పిల్లలు పుడితే భర్త వారిపై పూర్తి ప్రేమ చూపడనే కారణంతో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలుస్తోంది. పోలీసులు ఆమెపై హత్య కేసు నమోదు చేశారు.



## ధర్మపురిలో ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

**ధర్మపురి మే 23 (ప్రజామంటలు):** మండలంలోని నాలుగు పరీక్ష కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొత్తం 692 మంది విద్యార్థులకు గాను 689 మంది విద్యార్థులు హాజరు కాగా ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి బత్తుల భూమయ్య తెలిపారు. ధర్మపురి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 171 కి 169 మంది, గర్ల్స్ బాలికల ఉన్నత పాఠశాల లో 170 కి 169 మంది, మగ్గిడి లో 189 మందికి 189, చైతన్య భారతి పాఠశాలలో 162 కి 162 మంది మొత్తం 692 మందికి గాను 689 మంది విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు.

## అట్రాసిటీ కేసుపై విచారణ

**జనగామ మే 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథ్ పల్లి గ్రామం లోని ఎల్.బి.బి. ఫంక్షన్ హాల్ వద్ద ఫిర్యాదుదారుడు శాడ ఆశీష్ అనే వ్యక్తిని తాదూరి



సందీప్, ముప్పిడి శ్రీధర్, బాల్నే రాజు, సంధాని భాస్కర్, గడ్డం శ్రీను, ఉమ్మగాని మహేష్ లు కులం పేరుతో తిట్టి చేతులతో కోట్టి గాయపరిచారని ఫిర్యాదు చేయగా ఈ విషయంలో పోలీసు కేసు నమోదు చేశారు. విచారణ నిమిత్తం స్టేషన్ ఘనపూర్ ఏసిపి డి. రఘుచందర్ వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి సిఐ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## వడదెబ్బతో తోట మధు మృతి



**జనగామ మే 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని మేకలగట్టు గ్రామానికి చెందిన తోట మధు (55) రోజు వారి లాగే కూలి పని చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ ఉన్నారు. సోమవారం రోజు కూలి పని చేసి ఇంటికి వచ్చే క్రమంలో రోడ్డు మీద పడిపోవడంతో స్థానికులు చూసి ఆటోలో ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో తోట మధు మృతి చెందాడు. మృతుడికి ఒక అబ్బాయి ఒక అమ్మాయి, భార్య ఉన్నారు. ఇంటికి పెద్ద దిక్కు అయిన తోట మధు అకాల మరణం చెందడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది.

## సంగీత విద్వాంసులు డేవిడ్ రాజు మరణం

# కళారంగానికి తీరనిలోటు

**టివి, రెడియో, జానపద గాయకులు గడిపె మల్లేశ్**



**హుస్నాబాద్ మే 23 ( ప్రజామంటలు):** హైదరాబాద్ మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం బాలాజీ నగర్ కు చెందిన సంగీత విద్వాంసులు డేవిడ్ రాజు (55) చిన్న తనం నుంచే కళళపై ఆసక్తితో సంగీతం నేర్చుకోని వందలాది మంది విద్యార్థులకు సంగీతం నేర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో భాగంగా వేలాది ఉద్యమ గీతాలు,జానపద, సామాజిక చైతన్య గీతాలకు సంగీతం సమకూర్చినారు. ఈనెల 22 ఆదివారం గుండే పోటుతో మరణించారని టివి, రెడియో జానపద గాయకులు గడిపె మల్లేశ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డేవిడ్ రాజు కళారంగానికి చేసిన సేవలు వెలకట్టలేనివని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డేవిడ్ రాజు కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకోవాలని గడిపె మల్లేశ్ కోరారు.

## రైతుల సమస్యలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి మే 23 (ప్రజామంటలు):** జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మన్ కుమార్ కమలపూర్ రైతులతో కలిసి సన్నరకం వరిధాన్యం కొనుగోలు చేయాలని, రైతులను కటింగ్ పేరుతో ఇబ్బంది పెట్టవద్దని, మిల్లర్ల దోపిడీ అరికట్టాలని ప్రజావాణి జగిత్యాల్ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కలెక్టర్ సానుకూలంగా



స్పందించి రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. రెండు రోజుల్లో రైతుల సమస్యలు పరిష్కరించకపోతే నియోజకవర్గ స్థాయి ధర్నా నిర్వహిస్తామని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. వెంట వేముల రాజేష్, రైతులు ఒడ్డెటి రాజన్న, పడ కంటి మల్లేశం, రాజనర్సయ్య, తిరుపతి, దేషెట్టి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు నీటివసతి కల్పించిన కౌన్సిలర్ పద్మ

**ధర్మపురి మే 23 (ప్రజామంటలు):** 11 వ వార్డ్ కౌన్సిల ర్ జక్కుపద్మ రవీందర్ ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుకు రాజన్న



ఆలోచన మేరకు ఈ రోజు నుండి జరుగుతున్న మూడు సెంటర్లలో 10 వ తరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు 1. ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, 3. చైతన్య భారతి ప్రైవేట్ స్కూల్ లో వేసవి కాలాన్ని దృష్టితో చల్లటి నీటి వసతిని ఏర్పాటు చేసారు. ఈ వసతి పరీక్షలు అయ్యేంత వరకు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందులో ప్రదానోపాద్యాయులు చెరుకు రాజన్న, బుగ్గారపు కిషోర్, ఉపాద్యాయులు, విద్యార్థులు మరియూ లక్ష్మీ నరసింహ సేవాసంస్థ నిర్వాహకులు పప్పుల శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

# గాంధీ డైట్ భవనానికి మంత్రులు హరీశ్రావు, తలసాని శంకుస్థాపన

**ఎట్టకేలకు డైట్ క్యాంటీన్ కు మోక్షం, రూ. 2.70 కోట్లతో నిర్మాణం**



**సికింద్రాబాద్ మే 23 (ప్రజామంటలు):** ఎట్టకేలకు గాంధీ ఆసుపత్రి పేషంట్లు, డాక్టర్లకు ఫుడ్డును అందించే డైట్ క్యాంటీన్ కొత్త భవనానికి మోక్షం లభించింది. రాష్ట్ర హెల్త్ మినిస్టర్ టి.హరీశ్రావు, మరో మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ తో కలసి ఆదివారం రూ 2.70 కోట్ల నిధులతో నిర్మించనున్న డైట్ కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేసి, శంకుస్థాపన చేశారు. సెల్లార్ లో అనేక ఇబ్బందులున్నాయని, సెల్లార్ లో కిచెన్ ఉండటం అంతా సేఫ్ కాదని అధికారులు ఇచ్చిన నివేదికలను పరిశీలించి, ఈమేరకు డైట్ క్యాంటీన్ కొత్త భవనాన్ని నిర్మిస్తున్నామని, నిర్మాణాపు పనులు పూర్తి కాగానే కిచెన్ ను ప్రారంభిస్తామని మంత్రి హరీష్ రావు అన్నారు. కార్యక్రమంలో టీఎస్ఎమ్ఎస్ఐడీసీ ఛైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్, డీఎమ్ఈ డా. కె. రమేశ్రెడ్డి, సూపరింటెండెంట్ ప్రో. రాజారావు, ఆర్ఎమ్వో-1 డా.జయకృష్ణ, నోడల్ అధికారి డా.ప్రభాకర్ రెడ్డి, చీఫ్ డైటీషియన్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**పత్రికల్లో డైట్ క్యాంటీన్ పై వార్తా కథనాలు:**

గాంధీ మెయిన్ బిల్డింగ్ సెల్లార్ లో ఉన్న డైట్ క్యాంటీన్ ప్రమాదకరంగా ఉందంటూ వివిద పత్రికల్లో పలు మార్లు వార్త కథనాలు పబ్లిష్ అయ్యాయి. వరుస వార్తా కథనాలకు స్పందించిన అధికారులు స్పందించారు. ఈమేరకు సెల్లార్ లో ఉన్న డైట్ క్యాంటీన్ ప్రమాదకరంగా ఉందని ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించారు. సెల్లార్ లోని డైట్ క్యాంటీన్ లో పేషంట్లు, డ్యూటీ డాక్టర్ల కోసం మూడు పూటలా ఆహారాన్ని వండుతారు. అయితే వంటకు పదుల సంఖ్యలో ఎల్పీజీ సిలండర్లు వినియోగిస్తుండటంతో ఏదేని ప్రమాదం సంబవిస్తే, మెయిన్ బిల్డింగ్ ఉనికి ప్రశ్నార్థకంగా మారునుందని, భారీ ప్రమాదం పొంచి ఉందని వార్త కథనంలో హెచ్చరించడం జరిగింది. సెల్లార్లో ఫ్లోరింగ్ అస్తవ్యస్తంగా ఉండటం కారణంగా ఎలుకలు, బొద్దింకలు పెరిగిపోవడంతో ఆహారపదార్థాలు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని, సెల్లార్ లోని డ్రైనేజీ మురికినీరు ఉంపొంగి, క్యాంటీన్ లోకి వస్తుండటంతో పారిశుద్ధ్య సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని ఆ వార్తా కథనంలో పేర్కొనడం జరిగింది. వెంటిలేషన్ బాగా తక్కువగా ఉండటం మరో ప్రధాన సమస్యగా ఉండేది. ప్రస్తుతం నూతన డైట్ క్యాంటీన్ భవనం ఎమర్జెన్సీ బ్లాక్ వెనక వైపున, (ఎంసీహెచ్ బిల్డింగ్ పక్కన) నిర్మించనున్నారు. త్వరగా నిర్మాణపు పనులు ప్రారంభించి, తొందరగా కొత్త భవనంలోకి సెల్లార్ లోని డైట్ క్యాంటీన్ కిచెన్ ను తరలించాలని అంతా కోరుతున్నారు.

# విధుల్లేని వీఆర్వోల గోడు

**త్రిశంకు స్వర్గంలో వీఆర్వోలు - విధుల్లేక ఏడాదిన్నరగా కొనసాగింపు**

**జగిత్యాల మే 23 (ప్రజామంటలు):** రెవెన్యూ వ్యవస్థలో ఉమ్మడి రాష్ట్రం నుంచి కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ రెవెన్యూ అధికారులు ప్రస్తుతం సందిగ్ధంలో ఉన్నారు.వీఆర్వో వ్యవస్థ పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయనీ 2020






సెప్టెంబర్ 7న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీ అర్ వీఆర్వో వ్యవస్థను పూర్తిగా రద్దు చేశారు.రద్దుచేసి 19 మాసాలు గడుస్తున్నా ఇప్పటి వరకు వారికి విధులు కేటాయించక పోవడంతో వారు తీవ్ర ఆందళన చెందుతున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 5,850 మంది వీఆర్వోలు ఉండగా జగిత్యాల జిల్లాలో 240 మంది వీఆర్వోలు ఉన్నారు.వీరంతా ప్రస్తుతం విధులకు దూరంగానే ఉన్నారు. ఇప్పటి వరకు వీరికి ఎలాంటి జాబ్ చార్ట్ కానీ,ఇతర శాఖలలోకి సర్దుబాటు సైతం చేయడం లేదు.కానీ ప్రభుత్వం వీరికి నెల నెలా వేతనాలు మాత్రం చెల్లిస్తున్నది.అంటే అటు ఎలాంటి విధులు కేటాయింక, ఇతర శాఖల్లోకి బదిలీలు చేయక,రెవెన్యూ రాష్ట్ర అధ్యక్షుడు వంగా రవీందర్ రెడ్డి కోరినట్లు రెవెన్యూ శాఖ లోనే కొనసాగింపుకే ఇంకా ఉత్తర్వులు జాప్యం చేస్తుం డడం పట్ల వీ ఆర్వోల్లో తీవ్ర ఆందోళనలు వ్యక్తమవు తున్నాయి. జాబ్ చార్ట్ ప్రకటించాలని,6,12 సంవత్సరాల ఇంక్రిమెంట్ ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్లను ప్రభుత్వంకు విన్నవిస్తున్నా ఎలాంటి ప్రయోజనం లేక పోయింది. కాగా ఉదయం టంచన్‌గా తహసిల్ అఫిసుకు రావడం సాయంత్రం వెళ్ళడం, ఆ మధ్య కాలంలో తహ శీల్దార్లు చెప్పిన పనులు చేయడం జరుగుతోంది.

**పదోన్నతులు, ఇంక్రిమెంట్‌లకు నష్టం....**

వీఆర్వోలు జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ కలిగి ఉన్నారు.సర్వీసు రూల్స్ ప్రకారం వీఆర్వో లకు పదోన్నతులు కల్పించాలి.కానీ వీఆర్వో లకు సంబంధించిన విషయములో ప్రభుత్వం ఇంకా ఎలాంటి సర్వీసు పర నిర్ణయం తీసుకోక పోవడంతో పదోన్నతులు, ఇంక్రిమెంట్‌లు లేకుండా అందుకు సంబంధించిన సర్వీసు, ఆర్థిక ప్రయోజనాలు కోల్పోవడం జరుగుతున్నది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని వీ అర్వోలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**రెవెన్యూ శాఖలోనే సర్దుబాటు చేయాలి: జిల్లా అధ్యక్షుడు, ఎం. డీ.వకీల్**

రెవెన్యూ శాఖలోనే సర్దుబాటు చేయాలని మా రాష్ట్ర అధ్యక్షుడు వంగా రవీందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. గౌతం కుమార్ లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, ముఖ్యమంత్రి కేసీఅర్ ను కోరడం జరిగింది.వారిని ఇతర శాఖలోకి పంపిస్తే వారికి. నష్టం కల్గుతుంది.

సత్వర సర్దుబాటు చేయాలి - జిల్లా గౌరవ అధ్యక్షుడు, హరి అశోక్ కుమార్

కొత్త జోన్ల వారీగా అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులను, ఉపాధ్యాయుల ను,అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం వీ అర్వోలను పరిగణన లోకి తీసుకోక పోవడం బాధాకరం.దీంతో అర్హులైనా వారు పదోన్నతులు, ఇంక్రిమెంట్లకు దూరం అవుతూ ఆర్థిక,సర్వీసు ప్రయోజనాలు కోల్పోతున్నారు. తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు వకీల్ తరుచుగా వీఆర్వో ల , వీఅర్ఏ ల సమస్యలు రాష్ట్ర అధ్యక్షుడు వంగా రవీందర్ రెడ్డి దృష్టికి తెస్తున్నారు.

**మాతృ శాఖలోనే ఉంచాలి**
**- వీఆర్వో జిల్లా అధ్యక్షుడు, ముదాం రవి**

చాలాకాలంగా రెవెన్యూ వ్యవస్థలో కీలక పాత్ర పోషించాము. వీఆర్వో లను మాతృ శాఖలోనే ఉంచాలి. మాకు రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వంగా రవీందర్ రెడ్డి పై చాలా విశ్వాసం ఉంది. జిల్లా రెవెన్యూ అధ్యక్షుడు వకీల్ మా సమస్యలను రాష్ట్ర శాఖ దృష్టికి తీసుకెళ్లడం పట్ల ధన్య వాదాలు.

**త్వరగా నిర్ణయం తీసుకోవాలి.**

**వీఆర్వోల నాయకురాలు, కోరుట్ల డివిజన్ క్యాస శ్రీలతా రెడ్డి.**

ఇంత వరకు జాబ్ చార్ట్ ప్రకటించలేదు. రానున్న కాలంలో పదోన్నతులు, ఇంక్రిమెంట్ ల విషయలో నష్ట పోయేలా ఉన్నాము. ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలి.

## రైతులు పాడి పరిశ్రమతో

# ఆర్థిక అభివృద్ధి సాధించాలి

**కరీంనగర్ డేయిరీ ఛైర్మన్ చెలిమెడ రాజేశ్వరరావు**

**పాడి రైతు భరోసా పథకంలో 16 మందికి 8 లక్షల చెక్కుల పంపిణీ**

**చిగురుమామిడి మే 23 (ప్రజామంటలు):** రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలని కరీంనగర్ డేయిరీ ఛైర్మన్ చెలిమెడ రాజేశ్వరరావు తెలిపారు. సోమవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎంసీసీ లో పాడి రైతు భరోసా పథకంలో




భాగంగా మృతి చెందిన 16మంది పాల ఉత్పత్తిదారుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చెక్కును ఛైర్మన్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... పాల ఉత్పత్తిదారులకు పాడి రైతు భరోసా పథకం ఎంతో భరోసానిస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కరీంనగర్ డేయిరీ పాల ఉత్పత్తులను తెలంగాణ వ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కరీంనగర్ డేయిరీ కి వచ్చే లాభాల్లో పాల రేటు రూపకంగా, సంక్షేమ పథకాల రూపంలో పాల ఉత్పత్తి దారులకే చెందుతాయని అన్నారు. వ్యవసాయానికి అనుబంధంగా రైతులు ఆవులను,గేదెలను పెంచుకున్నట్లయితే ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలను అమలు చేస్తూ కరీంనగర్ డేయిరీ ఆదర్శంగా నిలుస్తుందని ఛైర్మన్ రాజేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డేయిరీ ఎండి శంకర్ రెడ్డి, డైరెక్టర్లు నారాయణరెడ్డి, కే. రవి, హుస్నాబాద్ ఎంసిసి మేనేజర్ చింతపుల నాగయ్య, సూపర్వైజర్లు సీతా రవి, వీరస్వామి, అప్పల మల్లయ్య, ఆంజనేయులు, ఆర్ఎంఆర్డి రామ్ రెడ్డి, పలు గ్రామాల డేయిరీ ఛైర్మన్లు చందబోయిన సంపత్, కొత్త తిరుపతి, జిల్లెల తిరుపతిరెడ్డి, రాజు, రాజయ్య, పెద్దిరెడ్డి, కోతి సదయ్య, జిల్లెలగడ్డ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## 3 బ్రిడ్జిలు మంజూరు చేయాలని కోరిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

**మెట్ పల్లి మే 23 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గంలో నూతనంగా 3 బ్రిడ్జిలు (కొండ్రికర్ల -కోనరావుపేట వాగు పై , పెద్దాపూర్ - రామారావుపల్లె మధ్య, మల్లాపూర్ ఒడ్డెర కాలనీ లింక్ రోడ్ మరియు బ్రిడ్జి ) మరియు పెండింగ్ లో ఉన్న కొన్ని గ్రామా పంచాయతీలకు నూతన భవనాలను, పలు గ్రామాల మధ్య లింక్ రోడ్లు మంజూరు చేయాలనీ కోరుతూ ఈరోజు హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలో పంచాయత్ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ని కలిసి వినతి పత్రం సమర్పించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు.

## ఎన్ఎస్ఎస్ శిబిరం ముగింపు కార్యక్రమం

**పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**జగిత్యాల మే 23 (ప్రజామంటలు):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల పోలాస వారి ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఎన్.ఎస్.ఎస్. ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమంలో



పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన వ్యవసాయ స్టాల్ ను వీక్షించారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎస్. నరేందర్ రెడ్డి, విద్యార్థి వ్యవహారాల ఇంచార్జి డాక్టర్ ఓదెల సంపత్, ఎన్ఎస్ఎస్ ఇన్ఛార్జ్ డాక్టర్ చంద్రశేఖర్, సత్యనారాయణ, ఎల్లాగౌడ్, జెడ్పీటీసీ మహేష్, సర్పంచ్ గంగాధర్, అంతర్గాం ఎంపీటీసీ భూపెల్లి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నారాయణ, నాయకులు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# స్కై 205 వ అన్నదానం

**సికింద్రాబాద్ మే 23 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ పద్మారావునగర్ కు చెందిన స్కై ఫౌండేషన్ సంస్థ నిర్వాహకులు ఆదివారం సిటీలోని పలు ప్రాంతాల్లో



పర్యటించి ఫుట్పాత్ లపై నివసించే అనాధలు, అభాగ్యులకు ఫుడ్డు ప్యాకెట్లను అందచేశారు. ఈ ఆదివారం తో తాము చేస్తున్న అన్నదానం కార్యక్రమం 205 వ వారానికి చేరుకుందని స్కై ప్రెసిడెంట్ డా.వై.సంజీవ్ కుమార్ తెలిపారు. అనాధలు, అభాగ్యుల పట్ల ప్రభుత్వం ఒక్క క్షణం ఆలోచించాలని, వారికి తగిన ఉపాధి చూపుతూ, ఆశ్రయం కల్పిస్తే, ట్విన్ సిటీలో యాచకులు అనే వారు కనిపించరని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు కీర్తి, కుషి కోమాల్, ఇర్ఫాన్, అఖిల్, నిశాంత్, స్వప్నిల్, హరీష్, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో కవి సమ్మేళనంలో పాల్గొనే రచయితలు దరఖాస్తు చేసుకోవాలి

**జనగామ మే 23 (ప్రజామంటలు):** రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా కవి సమ్మేళనం లో పాల్గొనే రచయితలు తమ దరఖాస్తులు రెండు రోజులలోగా అందించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ రెండవ తేదీన సాయంత్రం డిఆర్డిఏ కార్యాలయంలో సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించే కవి సమ్మేళనంలో తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలతో పాటు రాష్ట్ర అభివృద్ధిని కవులు తమ రచనల ద్వారా తెలియ చేసేందుకు రచయితల పేర్లు వారి రచనల వివరాలు సెల్ నెంబర్ తో సహా జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.



పెద్దపల్లి జిల్లాలో ఏసీబీ వలలో చిక్కిన అంతర్గాం మండల తహసిల్దార్. ఇద్దరు రెవెన్యూ ఉద్యోగులు. భూ సర్వే విషయంలో ప్రైవేటు వ్యక్తి ద్వారా లక్ష రూపాయల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తహసిల్దార్ సంపత్, ఉద్యోగులు



# ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

**హుజురాబాద్ మే 23 (ప్రజామంటలు):** హుజురాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా పది పరీక్షలు ప్రశాంతంగా మొదలయ్యాయి. హుజురాబాద్ పరిధిలో మొత్తం ఐదు పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. హుజురాబాద్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రలో 180 మంది విద్యార్థులకు 179 మంది హాజరుకాగా, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 180 మందికి 180 మంది, మంటెస్సోరి పాఠశాలలో 180 మందికి 179 మంది, న్యూ శాతవాహన పాఠశాలలో 165 మందికి 163 మంది, చెల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200మందికి 200 మంది విద్యార్థులు హాజరయ్యారనీ ఎంఈఓ కే.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొత్తం 905 విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 901 మంది విద్యార్థులు హాజరయ్యారని, 4గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ తెలిపారు. అధికారులు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. కాగా ఆయా కేంద్రాల వద్ద ఎటువంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. కేంద్రాల్లో విద్యాశాఖ అధికారులు తాగునీటి సరఫరా, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న కారోబార్ అంజయ్య

**తిమ్మాపూర్ మే 23 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ లో గ్రామ అభివృద్ధి తన లక్ష్యంగా మార్చుకున్న గ్రామ సర్పంచ్



రావుల రమేష్ సూచన మేరకు గ్రామంలో రోజు వారీగా జరుగుతున్నటువంటి పారిశుద్ధ్య కార్మికుల పనులను పరిశీలించి పలు సూచనలు తెలిపిన గ్రామ పంచాయతీ సిబ్బంది కారోబార్ అంజయ్య. సైడ్ కాలవలు తీయడం, రోడ్లు శుభ్రపరచడం, పిచ్చి మొక్కలు తొలగించడం, చెత్త తీసేయడం లాంటి పనులను సిబ్బందితో చేయించారు. గ్రామ ప్రజలకు అనుకూలమైన విధంగా ఉండాలని గ్రామ ప్రజలు కూడా కావలసిన జాగ్రత్తలు పాటించాలని, చెత్త రోడ్లపై పాడేయకుండా చెత్తబండి వచ్చినప్పుడు వేయాలన్నారు. గ్రామంలో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.

# భారీగా పెట్రో ధరల్ని తగ్గించడం గ్రేట్

## మోడీ సాహాసపేతమైన నిర్ణయం

**సికింద్రాబాద్ మే 23 (ప్రజామంటలు):** పేద, మధ్య తరగతి ప్రజల ఇబ్బందులను గమనించి, ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఒకేసారి పెట్రోలు, డీసిల్ ధరలను భారీగా తగ్గించడం సాహాసపేతమైన నిర్ణయం అని జాతీయ ముదిరాజ్ సంఘ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్, హైకోర్టు న్యాయవాది శ్రీనివాస్ రాజ్ లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెట్రోలు, డీసిల్ ధర భారీగా తగ్గింపు వలన కేంద్ర సర్కార్ కు ఏటా కోట్లాది రూపాయల భారం పడుతున్నప్పటికీ లెక్క చేయకుండా ప్రజలే ప్రధాన ఏజెండాగా ముందుకు కదులుతున్న ప్రధాని మోడీ నిర్ణయాల పట్ల ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈసందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, జై మోడీ, జైజై మోడీ .... అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ యువమోర్చా అద్యక్షుడు భానుప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



# సిద్దిపేట జిల్లా రగ్బీ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలి

**- కర్ణకంటి మంజులారెడ్డి**

**కోహెడ మే 23 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలంలోని హైస్కూల్ లో సిద్దిపేట జిల్లా రగ్బీ సీనియర్ & జూనియర్ (బాల & బాలికలు) క్రీడాకారుల ఎంపికలు సిద్దిపేట జిల్లా రగ్బీ అసోసియేషన్





అధ్యక్షురాలు కర్ణకంటి మంజులా రెడ్డి పర్యవేక్షణలో, జిల్లా రగ్బీ ప్రధాన కార్యదర్శి శ్రావణవెల్లి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో క్రీడకారుల ఎంపిక జరిగాయి. అనంతరం మంజులారెడ్డి మాట్లాడుతూ.... రగ్బీ క్రీడను గ్రామీణ స్థాయిలో తీసుకువచ్చినా వ్యాయామ ఉపాధ్యాయులకు, రగ్బీ కోచ్ లకి ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. ఎంపిక అయినా క్రీడాకారులు సూర్యపేట లో జరిగే రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలలో రాణించి జిల్లాకి పేరు తీసుకరావాలని అని, నా వంతుగా సపోర్ట్ ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సముద్రాల తెలంగాణ మోడల్ స్కూల్ పిడి గన్నె భరత్ రెడ్డి, చామంతుల భరత్ జూడో కోచ్, హర్షవర్ధన్ జిల్లా రగ్బీ అసోసియేషన్ కోశాధికారి, రాకేష్ జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.







# పల్లె వాకిట్లో 'సిటీ చిన్నారుల సందడి'

## 'పచ్చని పల్లెల్లో' సమ్మర్ హాలీడేస్ ఎంజాయ్

**సికింద్రాబాద్, మే 23 (ప్రజామంటలు):** సిటీకి చెందిన చిన్నారులు పచ్చని పల్లె వాతావరణంలో తమ వేసవి సెలవులను ఎంజాయ్ చేస్తున్నారు. కాలుష్యమైన గాలిలో, కాంక్రిట్ జంగిల్ గా మారిన హైదరాబాద్ సిటీ లైఫ్ ను రోటీన్ గా ఫీలయ్యే చిన్నారులు ఈ ఏడాది సమ్మర్ హాలిడేస్ ను పల్లె ప్రకృతిలో సంతోషంగా గడిపేస్తున్నారు. పల్లెటూరు ల్లోని తమ అమ్మమ్మ, నానమ్మ ల ఇంటికి వెళ్లిన చిన్నారులు అక్కడ పంట పొలాలు, మామిడి తోటల్లో తిరుగుతూ, వ్యవసాయ పనులను కూడ నేర్చుకుంటున్నారు. రక, రకాల పిండివంటల రుచి చూస్తున్నారు. మామిడి తోటల్లోకి వెళ్ళి కాయలను తెంపుకొని తింటున్నారు.

పంట చేనులోని ఉల్లి, ఎల్లి మొక్కలను భూమిలోంచి తీస్తూ ఆశ్చర్య పడుతున్నారు. తాజాగా దొరికే మామిడి పండ్లు, తాటి ముంజలను లొట్టలేసుకొని తింటున్నారు. పల్లెల్లోని చల్లని, శుభ్రమైన గాలిని పీలుస్తూ, విలేజ్ లైఫ్ ను ఆస్వాదిస్తున్నారు... గత రెండేళ్లుగా కరోనా పాండమిక్ లో ఊళ్ళకు వెళ్ళని పిల్లలు ఈ సారి కోవిడ్ భయం లేకపోవడంతో ఛలో పల్లెకు...అని అంటున్నారు.

# అర గుండు గీయించుకుని వినూత్న నిరసన

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు, తిరుమల గంగాధర్

**కోరుట్ల టౌన్ మే 23 (ప్రజామంటలు):** పట్టణంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వినూత్న నిరసన చేపట్టారు. పట్టణ కాంగ్రెస్



అధ్యక్షుడు తిరుమల గంగాధర్ అర గుండు గీయించుకుని ఆసుపత్రి ఎదుట కాంగ్రెస్ నాయకులతో కలిసి నిరసన తెలిపారు. సందర్భంగా తిరుమల గంగాధర్ మాట్లాడుతూ వంద పడకల ఆసుపత్రే మంజూరు కాలేదని తాము ఆవేదన వ్యక్తం చేస్తుంటే ఇక్కడ డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి హరీష్ రావు ప్రకటించడం మరీ విడ్డూరంగా ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వంద పడకల ఆసుపత్రి కోసం పిండ ప్రధాన కార్యక్రమం నిర్వహిస్తే ఎమ్మెల్యే అసెంబ్లీలో మాట్లాడితే ప్రభుత్వం అప్పుడు రూ. 16 కోట్లు కేటాయించారన్నారు. అయితే ఆసుపత్రి నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి రెండు నెలలు పూర్తైయినా వారం రోజుల్లో నిర్మాణాలు ప్రారంభిస్తామని చెప్పినా ఆచరణలో పెట్టలేదన్నారు. అరగుండు తో అయిన నిరసన తెలిపితే ఎమ్మెల్యే, అధికారులు స్పందించి ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ ఎస్ సి సెల్ అధ్యక్షులు పసుల కృష్ణప్రసాద్, పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్, ప్రధానకార్యదర్శి తుపాకుల బాజన్న, కార్యదర్శులు మ్యాకల నర్సయ్య, దండవేని వెంకటేష్, సహాయ కార్యదర్శులు చిటిమెల్లి రంజిత్ గుప్త, ఎంబేరి సత్యనారాయణ, వాసం అజయ్, విజయ్, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ బాధ్యత ప్రభుత్వానిదే

## ఈ హెచ్ఎస్ కు రెండు శాతం చందా అంగీకారం కాదు

## డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోహెడ చంద్రమౌళి

**జగిత్యాల ప్రతినిధి మే 23( ప్రజామంటలు):** ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ బాధ్యత ప్రభుత్వానిదేనని డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోహెడ చంద్రమౌళి అన్నారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జగిత్యాల



నూతన జిల్లా కమిటీ మొదటి సమావేశం సోమవారం జగిత్యాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పురాతన) లో జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి అధ్యక్షతన జరుగగా రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇంచార్జి చంద్రమౌళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ మౌఖిక నివేదిక ప్రవేశపెట్టి, పని విభజన చేసి జోన్ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అమలు కోసం ఉద్యోగుల నుండి రెండు శాతం చందా చెల్లిస్తామని ఎన్జీవో సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి అంగీకారం ఇవ్వడం సరైంది కాదని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా నగదు రహిత వైద్యం చందాపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకూడదని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి మాట్లాడుతూ.... ఈ వేసవి సెలవుల్లో పది పరీక్షల విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం డిటిఎఫ్ జిల్లా నూతన కమిటీ జిల్లా విద్యాశాఖాధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా కోశాధికారి పద్మ లను కలిశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు బీ. మురళి, ఎన్. సంపత్, కార్యదర్శులు పి. శశిధర్, ఎమ్. ప్రవీణ్ రెడ్డి, ఎం. గంగరాజు, ఎండి. రజాక్, రాష్ట్ర కౌన్సిలర్ లు డి, రవీందర్ రెడ్డి, ఎ. మల్లారెడ్డి, ఆర్. నాందేవ్, ఎమ్. బావయ్య, కె. వేణుగోపాల్, ఆడిట్ కమిటీ వి. రవీందర్ రెడ్డి, బి. వెంకటేశం, జి. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు తగ్గించిన కేంద్రం

# హర్షం వ్యక్తం చేసిన బిజెపి

**జనగామ మే 23 (ప్రజామంటలు):** పెట్రోల్ పై 8 రూపాయలు, డీజిల్ పై 6 రూపాయల సుంకం తగ్గించడం, వంట గ్యాస్ పై 200 రూపాయలు, ఐరన్ స్టీల్, ఎరువుల ధరలు నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వ్యాట్ ను తగ్గించక పోవడం దారుణమని అన్నారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బిజెపి తప్పక విజయం సాధిస్తుందని, రాష్ట్ర రైతాంగం నిరుద్యోగ యువత బిజెపి పక్షాన



ధరలు తగ్గించి మధ్య తరగతి పేద ప్రజల పక్షాన బిజెపి నిలిచిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి అన్నారు. జనగామ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధాని మోడి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దశమంత రెడ్డి మాట్లాడుతూ.... బిజెపి ప్రభుత్వం పేదల పక్షపాతి యని, కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ పై రెండుసార్లు సుంకం తగ్గించుకున్న ఉన్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, బొట్ల శ్రీనివాస్, మహంకాళి హరిచంద్ర గుప్తా, గుజ్జుల నారాయణ, కొంతం శ్రీనివాస్, శానబోయిన మహిపాల్, కీర్తి నర్సయ్య, శ్రీనివాస్, జగదీష్, వినోద్, క్రాంతి, నవీన్ కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ములుకనూర్‌లో ప్రశాంతంగా పది పరీక్షలు

**భీమదేవరపల్లి మే 23 (ప్రజామంటలు):** పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహంచగా గంట ముందుగానే పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించారు. భీమదేవరపల్లి మండల పరిధిలోని ములుకనూర్ విద్యార్థుల కోసం 2 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా 375 మంది పరీక్షలు రాయగా, 3 గ్గురు గైర్హాజరయ్యారు. తొలిరోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ములుకనూర్ బాలుర పాఠశాల చీఫ్ సూపరింటెండెంట్ గా పి. రవి ప్రకాష్ రావు, తెలంగాణ మెడల్ స్కూల్ ఛీఫ్ సూపరింటెండెంట్ నయీమ్ పాషా వ్యవహరించారు.

# మురుగు కాలువను శుభ్రం చేయించాలని కోరిన స్థానికులు

**మల్యాల మే 23 (ప్రజామంటలు):** మల్యాల మండలం బల్వంతాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో గతంలో మురుగు కాలువను నిర్మించారు. కాలువలో మురుగు ప్రవహించకపోవడం తో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు



తో నిలిచిపోయింది. దీంతో కాలువ లో నీరు ప్రవహించక ఎక్కడిక్కడే నిలిచి దుర్వాసన, దోమల సమస్యలతో స్థానికులు రోగాల బారిన పడుతున్నారని, ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మురుగు కాలువను శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా అంజన్న జయంతి వేడుకలు ప్రారంభం

## కళాకారులచే దేవుడి శోభ యాత్ర

## స్వామివారికి పట్టు వస్త్రాలతో ఎమ్మెల్యే రవిశంకర్

**మల్యాల/కొండగట్టు మే 23(ప్రజామంటలు):** జగిత్యాల జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో సోమవారం శ్రీ ఆంజనేయ స్వామి జయంతి



వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వై జంక్షన్ నుండి డప్పు కళాకారుల తో ఆలయ ప్రాంగణం లోని పురవీధుల నుండి ఆనవాయితీ ప్రకారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ పట్టువస్త్రాలతో స్థానిక ఎమ్మెల్యే రవిశంకర్ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శోభ యాత్ర ఘనంగా ఆలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులు యాగశాలకు ప్రవేశించి సస్తివచనం, రక్షాబంధనం, ఋత్విక్ వరణం, అరణి మదనం, దేవత ఆహ్వానం, దేవత ధారణ, స్వామివారికి అభిషేకాలు, సుందరకాండ పారాయణం, కుంకుమార్చన, బలిహరణం మంత్ర పుష్ప నివేదన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు రవిశంకర్, దీవెన, ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ మారుతి స్వామి, ప్రధాన అర్చకులు జితేంద్ర స్వామి, రామకృష్ణ, చిరంజీవి, స్థానాచార్యులు కపీందర్, ఈ ఓ వెంకటేష్, ఏఈవో శ్రీనివాస్, సూపరిండెంట్ శ్రీనివాస శర్మ, సునీల్, సర్పంచ్ సుదర్శన్, ఆలయ కమిటీ సభ్యులు ప్రవీణ్, సురేందర్, లింగ గౌడు, నరసయ్య, నాయకులు జనగాం శ్రీనివాస్, రాజ నర్సింగరావు భక్త బృందం పాల్గొన్నారు.

# ఆటో, బైక్ ఢీకొని ఇద్దరు మృతి

**ఇబ్రహీంపట్నం మే 23 (ప్రజామంటలు):** కోమటి కొండాపూర్ గ్రామానికి చెందిన గడ్డం ఆశన్న మరియు పిట్ల నర్సయ్య ఇద్దరూ వారి యొక్క మోటార్ సైకిల్ పైన టీఎస్ 21సి3619 హెచ్ ఎఫ్ డీలక్స్ వెహికల్ పై గుమ్మిర్యాల్ నుండి కోమటి కొండాపూర్ గ్రామానికి వస్తుండగా, కోమటి కొండాపూర్ గ్రామ శివారులో ఒక ఆటో: టీఎస్ 01 యు ఏ 6543 వీరి మోటర్ సైకిల్ ను టక్కరి ఇవ్వగా వీరిద్దరూ బైక్ తో యుక్తంగా కింద పడడంతో ఇద్దరికి బలమైన రక్త



గాయాలు కావడంతో ఆ సంఘటన స్థలంలోనే ఇద్దరు మరణించినారు. సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ గల అట్టి ప్రమాదానికి కారణమైన ఆటోను నంబర్ టీఎస్ యు ఏ 6543 , యజమాని వివరాలు కనుగొనగా, అట్టి ఆటో యొక్క యజమాని అయినా షేక్ ఖాదర్, గ్రామం మాచాపూర్ అని తెలిసినది. అయితే ప్రమాదానికి కారణమైన షేక్ ఖాదర్ అను వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. ఆర్. ఉమా సాగర్ తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికుడికి పరామర్శ, 10 వేల ఆర్థిక సాయం

**గొల్లపల్లి మే 23 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడి జంగిలి ఎల్లయ్య రోడ్డు ప్రమాదంలో గాయాలు కావడంతో కరీంనగర్ లో ఒక ప్రవేటు హాస్పిటల్ చికిత్స పొందుతున్న



ఎల్లయ్య ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్థానిక సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి పరామర్శించారు, తదనంతరం ఆర్థిక సహాయంగా 10,000 రూపాయలు అందించారు.

పెట్రోల్ డీజిల్ ధరల తగ్గింపుపై మానకొండూర్‌లో ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం, బీజేపీ శ్రేణుల సంబరాలు.





జగిత్యాల జిల్లా కేంద్రంలోనీ వివేకానంద మినీ స్టేడియంలో స్విమ్మింగ్ పూల్ ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జడ్పీ చైర్పర్సన్ దావ వసంత, కలెక్టర్ రవి నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్, కమిషనర్ స్వరూప రాణి, జిల్లా క్రీడా శాఖ అధికారి నరేశ్, పట్టణ కౌన్సిలర్స్, నాయకులు, ప్రజాప్రతినిధులు

## హనుమాన్ జయంతి ఉత్సవాలకు అంకురార్పణ

**జనగామ మే 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి హనుమాన్ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని శ్రీ మహాదేవ స్వామి దేవాలయంలో సోమవారం నలభై ఒక్క రోజు హనుమాన్ దీక్ష వేసుకున్నా భక్తులు తనదైన శైలిలో ఇరుముడి కట్టుకొని హనుమాన్ గుడి చుట్టూ ప్రదర్శన చేసి హనుమాన్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.



హనుమాన్ గుడి వద్దా ప్రదర్శనలు చేస్తూ జై జై హనుమాన్ అంటూ నినాదాలు చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ, కూరెల్ల పెద్ద ఉపేందర్ గుప్త రేణుక దంపతులు, మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్, హనుమాన్ మాలధారణ భక్తులు కొన్నే సతీష్, బైరగోనీ బాబు, కూరెల్ల వేద కుమార్ గుప్తా, కోళ్ల సందీప్ గౌడ్, కోళ్ల సాయిగౌడ్, నర్సింహ్మాచారి, మినీష్, దుబ్బాక అనిల్, పేర్ని అనిల్, వంశీ, మధు, కందుల గణేష్, శ్రీను, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అవసరార్థలకు బియ్యం పంపిణీ అన్నప్రసాద వితరణ

**జనగామ మే 23 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ జనగామ డైమండ్స్ ఆధ్వర్యంలో గైడింగ్ లయన్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ – అనుజ ల 19 వ వివాహ మహోత్సవం సందర్భముగా అవసరార్దులకు నెలకు సరిపడే బియ్యము, అన్నదానము స్థానిక రాజేశ్వరి వృద్ధాశ్రమం నందు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి రీజనల్ ఛైర్మెన్ లయన్ పెద్ది




వెంకట్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ నిరుపేదలను అదుకోవడము, బీదవారిని ఆదుకోవడములో లయన్స్ క్లబ్ లు ముందు వుంటాయని, ఎవరైనా అవసరార్దులు వుంటే తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమములో గైడింగ్ లయన్ కృష్ణ జీవన్ బజాజ్, కుతటి ఉప్పలయ్య, చిదురాల బాబు, లయన్ పరుషు సిద్ధులు, లయన్ గొడిశాల శివరామకృష్ణ, లయన్ పులిగిల్లా సంజయ్ పాల్గొన్నారు.

## ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు

**శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ రావుల రమేష్**

**తిమ్మాపూర్ మే23 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటిరోజు ప్రశాంత




వాతావరణంలో పదోతరగతి పరీక్షలు రాయడానికి సెంటర్ల వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు విద్యాధికారులు తెలిపారు. సెంటర్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ను అమలు చేసినట్లు సెంటర్లకు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్.ఐ. ప్రమోద్ రెడ్డి అన్నారు. మొదటి రోజు పరీక్షలు రాయడానికి విద్యార్థులు రావడంతో ఉదయం నుండే వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ రావుల రమేష్ తో పాటు ప్రజాప్రతినిధులు సెంటర్ వద్దకు చేరుకొని విద్యార్థులకు పలు సూచనలు చేస్తూ పరీక్ష రాసే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.



జనగామలో అన్యాయంగా, అక్రమంగా నడుపుతున్న నారాయణ (ఏకశిలా హై స్కూల్), శ్రీ చైతన్య (వైష్ణవి పబ్లిక్ స్కూల్) పాఠశాలలపై ఇప్పటికే పలుమార్లు కంప్లైంట్ చేసిన డి.ఇ.ఒ, ఎం.ఇ.ఒ,కు ఇప్పటి వరకు చర్యలు తీసుకోపోవడంతో సోమవారం ప్రజావాణి లో జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్.

### మణుగూరు జెడ్పీ హై స్కూల్ సెంటర్‌లో

# ఫ్యాన్‌లు లేక విద్యార్థుల అవస్థలు

**కలెక్టర్ ఆదేశాలను లెక్క చేయని స్థానిక అధికారులు**

**సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి, దూర్గ్యల సుధాకర్**

**మణుగూరు మే 23 (ప్రజామంటలు):** ఓ వైపు మే నెలలో ఏం డలు మండిపోతుంటే సోమవారం నుండి ప్రారం భమైన పదవ తరగతి విద్యార్థులు, పరీక్ష సెంటర్స్ అసంపూర్తిగా ఉన్నాయని, విద్యార్థులు పరీక్షా కేంద్రాల్లో ఫాన్స్ కూడా లేవని, విద్యార్థులు ఉక్కలో 3 గం.లు ఏలా రాస్తారని, వెంటనే ఫ్యాన్ లు ఏర్పాటు చేయాలని సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దూర్గ్యల సుధాకర్ డిమాండ్ చేశారు. స్వయంగా జిల్లా కలెక్టర్ మణుగూరు వచ్చి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి,అధికారులతో మాట్లాడి



విద్యార్థులకు సౌకర్యాలు రూమ్స్ లలో ఫాన్స్, కూలర్స్, మంచినీటి సరఫరా, వైద్య అధికార టీమ్స్ ఏఎన్ఎంలు అందుబాటులో ఉండాలన్నారు. విద్యార్థులకు ఏలాంటి అసౌకర్యం కపించవద్దని ఆదేశాలు ఉన్నపటికీ, మణుగూరు అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. స్కూల్ హెచ్ఎంను సౌకర్యం గురించి అడుగగా నేను ఏమి చేయలేనని అన్నారు. ప్రభుత్వ జడ్పీ హైస్కూల్ పై అధికారుల చిన్న చూపు విడనాడి, సెంటర్ లో విద్యార్థులకు సౌకర్యం కల్పించేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. వీరి వెంట ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రవీణ్, సాయి, అరుణ్ లు పాల్గొన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ పరిధిలో పాల ఉత్పత్తిదారుల రాయితీ వెంటనే విడుదల చేయాలి

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**కరీంనగర్, మే 23( ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాల ఉత్పత్తుల ప్రోత్సాహకానికి ప్రతి లీటర్ పాలపై 4 రూపాయల రాయితీ ప్రకటించి మూడు సంవత్సరాలు గడిచిన ఇప్పటికీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పాలుత్పతిదారులకు విడుదల కాలేదని వెంటనే విడుదల చేయాలని కోరుతూ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో జెసి శ్యామ్ ప్రసాద్, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... గత శాసన మండలి సమావేశంలో ఈ సమస్య పై మంత్రులను వివరణ అడగగా ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావు, పశు సంవర్ధక శాఖ మంత్రి కరీంనగర్ పాల ఉత్పత్తిదారుల సంస్థ నుండి పాల ఉత్పత్తిదారుల పూర్తి వివరాలు సమర్పించలేదని చెప్పడం ఎంత మాత్రం సమంజసం కాదని వెంటనే పాల ఉత్పత్తిదారుల సంస్థ, పశు సంవర్ధక శాఖ మంత్రి, ఆర్థిక మంత్రి చొరవ తీసుకొని రాయితీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, నగర



కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**పెట్రో, డీజిల్ ధర తగ్గించడం పట్ల బీజేపీ శ్రేణుల హర్షం**

**సికింద్రాబాద్ మే 23 (ప్రజామంటలు):** డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ సిలిండర్ల పై రేట్లను తగ్గించిన భారత దేశ ప్రదాని నరేంద్ర మోడీ చిత్రపటానికి భారతీయ జనతాపార్టీ బౌద్ధనగర్





డివిజన్ అధ్యక్షులు హనుమంతు ఆధ్వర్యంలో సోమవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగ పాణి, జిల్లా కార్యదర్శి కనకట్ల హరీ, బీజేపీ సీనియర్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సామాన్యులపై భారం పడకుండా ఉండాలని, ప్రభుత్వానికి ఏటా కోట్లాది రూపాయల భారాన్ని లెక్కచేయకుండ మోడీ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయానికి తెలంగాణ ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా పెట్రోల్, డీజిల్ పై రాష్ట్ర ప్రభుత్వం టాక్సీ తగ్గించాలని పెంచిన విద్యుత్ ఛార్జీలను, ఆర్టీసీ ఛార్జీలను, రిజిస్ట్రేషన్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో డివిజన్ నాయకులు దత్తు, శ్రీకాంత్, బైరి సురేష్, బైరి అమరావతి, లడ్డు, వనమాల కిరణ్, రాజ్ కుమార్ నేత, కిరణ్, మోహన్, వాణి, నాగమణి కార్యకర్తలు పాల్గొన్నారు.

### అద్దంకి దయాకర్‌పై జరిగిన దాడిపై

# రేవంత్ రెడ్డి సమాదానం చెప్పాలి

**మాల మహాసభ తాటి కుమార్ డిమాండ్**



**జనగామ మే 23 (ప్రజామంటలు):** టిపిసిసి అదికార ప్రతినిధి అద్దంకి దయాకర్ పై తుంగతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన జరిగిన దాడిపై టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమాదానం చెప్పాలని మాల మహాసభ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇంచార్జ్ తాటి కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జనగామలో కుమార్ మాట్లాడుతూ.... రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలో ఉండి వ్యతిరేకించే నాయకులతో తమరికి సంధి కుదిరినట్లు ఉందని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని తన బుజాల మీద వేసుకొని ఇన్నాళుగా తన గొంతును పార్టీకోసం వినిపిస్తున్న దళిత నాయకుడు అద్దంకి దయాకర్ పై అనుచరులు దాడి చేయడం దారుణమని అన్నారు. తమరి సామాజిక వర్గం నాయకుల మీద పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందా? అని ప్రశ్నించారు. దయాకర్ మీద దాడిని మాల మహాసభ తీవ్రంగా ఖండిస్తుందని, అగ్రకుల నాయకుల అధిపత్యంలో ఉండే రాజకీయ పార్టీల నైజమే ఇంతేనని అన్నారు. దళితుల ఐక్యతకు కృషి చేస్తూ స్వంత సామాజిక వర్గాల కోసం పనిచేయడం మంచిదని దయాకర్ కు కుమార్ సలహా ఇచ్చారు.

## ప్రశాంత వాతావరణంలో 10వ తరగతి పరీక్షల నిర్వహణ

**- జిల్లా కలెక్టర్ జి. రవి**

**జగిత్యాల మే 23 (ప్రజామంటలు):** ప్రశాంత వాతావరణంలో జిల్లాలో 10వ తరగతి పరీక్షలు జరుగు తున్నాయని జిల్లా కలెక్టర్ జి.రవి అన్నారు. సోమవారం 10వ తరగతి పరీక్షల ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలోని ప్రభుత్వ ఓల్డ్ హై స్కూల్, ప్రైవేటు ఎ.సి.ఈ పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు 11820 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, 67 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసామని కలెక్టర్ అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం లో కనీసం మందులతోపాటు ఎఎన్ఎం ఏర్పాటు చేశామని, జిల్లాలోని ఒక సీనియర్ అధికారి ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఇంఛార్జిగా నియమించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించి 10వ తరగతి విద్యార్థులను సన్నద్ధం చేశామని కలెక్టర్ అన్నారు.



జిల్లాలో పదవ తరగతి పరీక్షల్లో మాస్ కాపీయింగ్ నియంత్రించేందుకు ప్రతి పరీక్ష కేంద్రం వద్ద సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశామని, సీనియర్ అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేస్తున్నారని కలెక్టర్ అన్నారు. జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక డీసీఎంఎస్ కార్యాలయంలో 65 శాతం రాయితిపై జనుము, జీలుగా విత్తనాలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లోవ్యవసాయ శాఖ అధికారి, జడ్పిటిసి, ఎంపీటీసీ, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోతన గ్రంథాలయానికి కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి చేత పుస్తకాల బహుకరణ

**జనగామ మే 23 (ప్రజామంటలు):** తెలంగాణ గ్రంథాలయ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ లోని నారాయణగూడ కేశవ మెమోరియల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆవరణలోని సర్దార్



పటేల్ ఆడిటోరియంలో జరిగిన పుస్తకాల బహూకరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్రంలోని 20 గ్రామీణ గ్రంథాలయాలు ఎంపిక చేశారు. అందులో భాగంగా జనగామ జిల్లాలోని బమ్మెర పోతన గ్రంథాలయానికి పుస్తకాలను పోతన గ్రంథాలయ నిర్వాహకుడు దేవసాని ఉపేందర్, పోతన సాహిత్య కళా వేదిక అధ్యక్షుడు మాన్యపు భుజంధర్ 10,000 రూపాయల విలువగల పుస్తకాలను అందుకున్నారు. ఈ పుస్తకాలను నిరుద్యోగులు వినియోగించుకోవాలని కోరారు.



జనగామ జిల్లాలోని రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెహ్రూ సెంటర్‌లో ఉన్న సెంట్ మేరీస్ హై స్కూల్ లలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శివలింగయ్య. వెంట జిల్లా విద్యాధికారి రాము సిబ్బంది ఉన్నారు.

### హనుమాన్ శోభా యాత్రను

# విజయవంతం చేయాలి

**బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దొంగల కొమురయ్య**

**భీమదేవరపల్లి మే 23 (ప్రజామంటలు):** హిందూ పరిరక్షణ సమితి ములుకనూర్ ఆధ్వర్యంలో మే 25 న తలపెట్టిన హనుమాన్ శోభా యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దొంగల కొమురయ్య పిలుపునిచ్చారు. భీమదేవరపల్లి మండలం ములుకనూరులో బుధవారం రోజున హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గ్రామంలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహించ బడుతుందని తెలిపారు. ఈ శోభాయాత్రలో మండల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని హనుమంతుని ఆశీస్సులు పొందలన్నారు. హనుమాన్ శోభాయాత్ర శ్రీ సాంబమూర్తి దేవాలయం నుండి ములుకనూరు అంబేద్కర్ కూడలి వరకు సాయంత్రం 4.00 గం.లకు ప్రారంభం అవుతుందని తెలిపారు.

## మే 25న అభయ వీర ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**హుస్నాబాద్ మే 23 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని రామవరం రోడ్డు యందు ఉన్నటువంటి పురాతనమైన అతి ప్రాచీనమైన అభయ వీర ఆంజనేయ స్వామి యొక్క పునః ప్రతిష్ట 23, 24, 25 యందు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ చిత్తారి పద్మ మరియు న్యాయవాది చిత్తారి రవీందర్ తెలిపారు. ఈ ఇద్దరు ముందుండి వారి మిత్రులు



మరియు భక్తుల యొక్క దాతల సహకారంతో ముందుండి గుడికి నిర్మాణానికి పూనుకోవడం జరిగింది. ముఖ్యంగా హుస్నాబాద్ పట్టణానికి చెందిన శంషాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఐలేని శ్రీనివాస్ రెడ్డి అతని సహకారంతో ఎక్కువ నిధులు తెప్పించి మరియు సిద్దేశ్వర ఆలయ చైర్మన్ మర్యాల రాజి రెడ్డి, హుస్నాబాద్ మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి మరియు జాల ఆగయ్య గ్రామ పెద్దలు అందరి సహకారంతో పూర్తి చేయడం జరుగుతుంది. ముఖ్యంగా 25వ తేదీన అభయ వీర ఆంజనేయ స్వామిని ప్రతిష్ఠించడం జరుగుతుంది. కాబట్టి భక్తులందరూ కూడా పాల్గొని విజయవంతం చేయాలని అభయ వీరాంజనేయ స్వామి ఆశీస్సులు పొందాలని తెలిపారు.

## చదరంగం పోటీలు పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీస్తాయి

**- జిల్లా ఎస్పీ సింధుశర్మ**

**జగిత్యాల ప్రతినిధి మే 23 (ప్రజామంటలు):** పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి చదరంగం పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని జగిత్యాల జిల్లా ఎస్పి సింధు శర్మ అన్నారు. సోమ వారం ఎస్పీ కార్యాలయంలో జగిత్యాల పట్టణ ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఆవోపా) ఆధ్వర్యంలో నిర్వహించ బోయే జిల్లాస్థాయి చదరంగం పోటీలకు సంబంధించిన పోస్టర్ ను అవోపా నాయకులతో కలిసి ఎస్పీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా,పట్టణ ఆవోపా అధ్యక్షులు రాజేశుని శ్రీనివాస్, పబ్బ శ్రీనివాస్ లు మాట్లాడుతూ చదరంగ పోటీల్లో ఆర్యవైశ్య విద్యార్థినీ విద్యార్థులు అందరూ పాల్గొనేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆవోపా కోశాధికారి వూటూరి నవీన్, ఉపాధ్యక్షులు జిల్లా ఉమాకాంత్, పెద్ది శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కొండూరి రజనీకాంత్, మేడిశెట్టి నవీన్ తదితరులు పాల్గొన్నారు.




PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com